


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 128 | శనివారం 14 - 6 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 128 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 14 SATURDAY JUNE 2025 PAGES : 8 Rs :2-00

## ప్రజల్లోకి వెళ్లండి.. అమలు చేసిన ప్రతి హామీని వివరించండి: సీఎం చంద్రబాబు

అమరావతి: కూటమి ప్రభుత్వ పాలన ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా, ఈ నెల 23వ తేదీ నుంచి నెల రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా 'సుపరిపాలనలో తొలి అడుగు' పేరుతో ఇంటింటికీ విజయయాత్ర నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ యాత్ర ద్వారా... ప్రభుత్వం ఏడాది కాలంలో సాధించిన విజయాలు, అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని ఆయన సూచించారు. తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ముఖ్య నేతలు, గ్రామస్థాయి కార్యకర్తలతో శుక్రవారం నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్‌లో ఆయన ఈ కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ విజయయాత్రలో నాయకుల నుంచి కార్యకర్తల వరకు ప్రతి ఒక్కరూ పాల్గొని, ప్రభుత్వ కార్యక్రమాల గురించి ప్రచారం చేయడంలో పోటీపడాలని ముఖ్యమంత్రి కోరారు. "మొదటి ఏడాది మనం ఏం చేశామో చెప్పడంతో పాటు, ప్రత్యర్థులు చేస్తున్న దుష్ప్రచారాన్ని సమర్థవంతంగా తిప్పికొట్టాలి. మనం సాధిస్తున్న విజయాలు చూసి తట్టుకోలేకనే వారు మహిళలను అవమానించడం, దాడులకు దిగడం వంటి చర్యలకు పాల్పడుతున్నారు" అని చంద్రబాబు అన్నారు.

మహానాడు విజయవంతమైందని విశ్రాంతి తీసుకోవద్దని, పార్టీ సంస్థాగత కమిటీల ఏర్పాటును త్వరితగతిన పూర్తి చేయాలని, పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి కమిటీలలో సముచిత స్థానం కల్పించాలని ఆయన స్పష్టం చేశారు. 'కుటుంబ సాధికార సారథి'లో చురుగ్గా ఉన్నవారికే పార్టీలో పదవులు లభిస్తాయని, కార్యకర్తలు నిత్యం చైతన్యవంతంగా ఉండాలని ఆయన దిశానిర్దేశం చేశారు.



**'సంక్షేమ పథకాల జోరు, ఆర్థిక క్రమశిక్షణ'**

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 'తల్లికి వందనం' పథకాన్ని అమలు చేశామని, ఎంతమంది పిల్లలున్నా ప్రతి విద్యార్థికి లబ్ధి చేకూరేలా నిధులు విడుదల చేశామని సీఎం తెలిపారు. "మొత్తం 67.27 లక్షల మంది విద్యార్థులకు గాను, తల్లుల ఖాతాల్లోకి రూ.13,000 చొప్పున, పాఠశాలల అభివృద్ధికి రూ.2,000 చొప్పున జమ చేస్తున్నాం. ఈ పథకం కింద రూ.8,747 కోట్లు కేటాయించాం. గత ప్రభుత్వం 42 లక్షల మందికి మాత్రమే ఈ పథకాన్ని వర్తింపజేసి రూ.5,540 కోట్లు ఖర్చు చేస్తే, మనం అదనంగా 25 లక్షల మందికి లబ్ధి చేకూరుస్తూ, ఏటా రూ.3,205 కోట్లు ఎక్కువగా ఖర్చు చేస్తున్నాం" అని చంద్రబాబు వివరించారు. నలుగురు పిల్లలు ఉన్న తల్లికి రూ.52,000 అందుతాయని, ఇంత పారదర్శకంగా పథకాన్ని అమలు చేస్తున్నా కొందరు బుద్ధి, జ్ఞానం లేకుండా విమర్శలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.

రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని ఈ నెల 20వ తేదీన ప్రారంభిస్తున్నట్లు సీఎం ప్రకటించారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కింద ఏటా రూ.34 వేల కోట్లు అందిస్తున్నామని, అన్నా క్యాంటీన్ల ద్వారా ఇప్పటికే 4 కోట్ల భోజనాలు సరఫరా చేశామని గుర్తుచేశారు.

**యోగా దినోత్సవానికి భారీ ఏర్పాట్లు, పార్టీ కార్యకర్తలకు శిక్షణ**

రాష్ట్రంలో 'యోగాంధ్ర' కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని, ఈ నెల 21న విశాఖపట్నంలో ప్రపంచ యోగా దినోత్సవాన్ని 5 లక్షల మందితో నిర్వహించనున్నామని సీఎం తెలిపారు. అదే రోజు రాష్ట్రవ్యాప్తంగా 2 కోట్ల మంది యోగాలో పాల్గొనేలా లక్ష్యం నిర్దేశించగా, ఇప్పటికే 2.21 కోట్ల మంది రిజిస్టర్ చేసుకున్నారని హర్షం వ్యక్తం చేశారు. "యోగాను జీవితంలో భాగం చేసుకోవాలి. ఆరోగ్యకరమైన, సంపన్నమైన, సంతోషకరమైన సమాజ నిర్మాణమే మన లక్ష్యం. రేపు (శనివారం) లక్ష చోట్ల యోగా దినోత్సవ సన్నాహక కార్యక్రమాలు జరుగుతాయి" అని వెల్లడించారు. జూలై నుంచి పార్టీ కార్యకర్తలు, నాయకులకు నాయకత్వ శిక్షణా శిబిరాలు నిర్వహిస్తామని, కార్యకర్తలను సమర్థవంతమైన నాయకులుగా తీర్చిదిద్దుతామని చంద్రబాబు హామీ ఇచ్చారు. అధికారంలో లేనప్పుడు కార్యకర్తలు ఎంతో కష్టపడ్డారని, ఎమ్మెల్యేలు కూడా ప్రతిరోజూ పార్టీ కార్యక్రమాలకు కొంత సమయం కేటాయించి, ప్రజలతో మమేకమవ్వాలని సూచించారు.

## వైకాపా ఆ వ్యాఖ్యలు విత్‌డ్రా చేసుకోకపోతే న్యాయపోరాటం: మంత్రి లోకేశ్



విజయవాడ: తల్లికి వందనంలో రూ.13వేలు ఇచ్చి రూ.2వేలు నా ఖాతాల్లో పడ్డాయన్న వైకాపా నేతలకు తీవ్ర పరిణామాలు తప్పవని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ హెచ్చరించారు. రూ.2వేలు నా ఖాతాలో పడినట్టు రుజువు చేయాలి, లేకుంటే క్షమాపణ చెప్పి.. ప్రకటన ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అలా చేయకుంటే వారిపై చట్టప్రకారం ముందుకెళ్తానని తేల్చి చెప్పారు. అసత్య ఆరోపణలని గతంలో మాదిరి ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. నిరాధార ఆరోపణలు చేసేవారు మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. రాష్ట్రంలోని 80శాతం మంది పాఠశాల విద్యార్థులకు కిట్‌లు అందించామని లోకేశ్ తెలిపారు. "స్కూళ్లు తెరిచిన మొదటి రోజే విద్యార్థులకు అందించాం. మిగిలిన 20శాతం మందికి ఈనెల 20వ తేదీ లోపు అందిస్తాం. ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇస్తాం. కొందరి ఖాతాలు యాక్టివ్ లేక నిధులు తిరిగి వచ్చాయి. ఆయా ఖాతాలు యాక్టివ్ చేసుకోవాలని తల్లులను కోరుతున్నాం. ఖాతాలు యాక్టివ్ అయ్యాక తల్లికి వందనం నగదు వేస్తాం. మధ్యాహ్న భోజనంలో సన్న బియ్యం ఇవ్వాలని నిర్ణయించాం. 9,600 పాఠశాలల్లో వన్ క్లాస్- వన్ టీచర్ మోడల్ తీసుకొచ్చాం. ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ అంటే ఏంటో ఏడాదిలో చూపిస్తాం. ప్రభుత్వ పాఠశాలలు అన్నింటికీ ఉచిత కరెంట్ ఇస్తున్నాం. సోమవారం నాటికి ఉపాధ్యాయుల బదిలీలు పూర్తి చేస్తాం. మెగా డీఎస్సీ నియామక ప్రక్రియ జరుగుతోంది. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల సంఖ్య పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ప్రభుత్వ బడుల్లో నాణ్యత పెంచాలనేదే మా లక్ష్యం. అంగన్వాడీ పిల్లలకు తల్లికి వందనం వర్తించదు. వైకాపా హయాంలో విద్యాశాఖను నాశనం చేశారు. గతంలో విద్యాశాఖ మంత్రి ఏం చేశారో మాకు తెలియదు. ప్రభుత్వ బడుల్లో ఎంతమంది చదువుతున్నారో తెలుసుకునేందుకు వందరోజులు పట్టింది" అని మంత్రి లోకేశ్ అన్నారు.

## ఏకైక మృత్యుంజయుడు రమేశ్‌ను ప్రత్యేకంగా కలిసిన మోదీ

**అహ్మదాబాద్ విమాన ప్రమాదస్థలిని పరిశీలించిన మోదీ**

**పీఎం వెంట గుజరాత్ సీఎం భూపేంద్ర, కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు**

**ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రమేశ్ ను పరామర్శించిన ప్రధాని**



న్యూఢిల్లీ : అహ్మదాబాద్ ఘోర విమాన ప్రమాద ఘటన యావత్ దేశాన్ని తీవ్ర విషాదంలోకి నెట్టింది. నిన్న జరిగిన ఈ ఘోర దుర్ఘటనలో 241 మంది ప్రాణాలు కోల్పోయారు. కేవలం ఒక వ్యక్తి మాత్రమే మృత్యుంజయుడిగా నిలిచారు. ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అహ్మదాబాద్‌లో పర్యటించి, ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ విమానాశ్రయానికి చేరుకున్న ప్రధాని మోదీ, నేరుగా మేఘానీనగర్‌లోని ప్రమాద స్థలానికి వెళ్లారు. ఆయన వెంట గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు కూడా ఉన్నారు. ప్రమాదం జరిగిన తీరును, సహాయక చర్యల పురోగతిని అధికారులు ప్రధానికి వివరించారు. అనంతరం, ఈ దుర్ఘటనలో అదృష్టవశాత్తూ ప్రాణాలతో బయటపడిన ఏకైక వ్యక్తి, భారత సంతతికి చెందిన బ్రిటిష్ జాతీయుడు విశ్వాశ్ కుమార్ రమేశ్‌ను ఆసుపత్రిలో పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రమాదం తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని ఎక్స్ వేదికగా నిన్న మోదీ పేర్కొన్నారు. "ఈ విషాదం మాటలకు అందనిది. ఈ దుఃఖ సమయంలో, బాధితులం దరి గురించి నా ఆలోచనలు ఉన్నాయి. బాధితులకు సహాయం చేయడానికి మంత్రులు, అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాను" అని ఆయన తెలిపారు.

## 28 గంటల్లో బ్లాక్ బాక్స్ స్వాధీనం చేసుకున్నాం: కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

అమరావతి: అహ్మదాబాద్‌లో గురువారం జరిగిన ఘోర విమాన ప్రమాద ఘటనలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ విమానానికి చెందిన బ్లాక్ బాక్స్‌ను అధికారులు నేడు స్వాధీనం చేసుకున్నారు. ఈ దుర్ఘటనలో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీతో సహా మొత్తం 241 మంది ప్రయాణికులు, సిబ్బంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ప్రమాద కారణాలను వెలికితీయడంలో ఈ బ్లాక్ బాక్స్ అత్యంత కీలకమైన ఆధారంగా మారనుంది. విమాన ప్రమాదాల దర్యాప్తు సంస్థ (ఏఏఐబీ) తెలిపిన వివరాల ప్రకారం, ఈ బ్లాక్ బాక్స్‌ను ప్రమాద స్థలానికి సమీపంలోని ఒక భవనం పైకప్పుపై కనుగొన్నారు. అహ్మదాబాద్‌లోని మేఘానినగర్ ప్రాంతంలో ఉన్న బీజే మెడికల్ కాలేజీ హాస్టల్ భవనం మెస్ సమీపంలో విమానం కూలిపోయిన సంగతి తెలిసిందే. "బ్లాక్ బాక్స్‌ను బిల్డింగ్ పైకప్పు మీద కనుగొన్నాం" అని ఏఏఐబీ అధికారులు వెల్లడించారు. ఈ విషయాన్ని కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కూడా ధృవీకరించారు. ప్రమాదం జరిగిన 28 గంటల వ్యవధిలోనే ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) అధికారులు బ్లాక్ బాక్స్‌ను గుర్తించి స్వాధీనం చేసుకున్నారని మంత్రి తెలిపారు. ఈ మేరకు ఆయన తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఒక ప్రకటన చేశారు. ఈ బ్లాక్ బాక్స్ లభ్యం కావడం దర్యాప్తు ప్రక్రియలో చాలా ముఖ్యమైన ముందడుగు అని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. "అహ్మదాబాద్‌లోని ప్రమాద స్థలం నుండి 28 గంటల్లోపు ఫ్లైట్ డేటా రికార్డర్ (బ్లాక్ బాక్స్)ను ఏఏఐబీ స్వాధీనం చేసుకుంది. ఇది దర్యాప్తులో ఒక ముఖ్యమైన ముందడుగు. ఈ ఘటనపై విచారణకు ఇది గణనీయంగా సహాయపడుతుంది" అని మంత్రి తన పోస్టులో పేర్కొన్నారు. ప్రస్తుతం ఏఏఐబీ అధికారులు ఈ బ్లాక్ బాక్స్‌లోని సమాచారాన్ని డీకోడ్ చేసే పనిలో నిమగ్నమయ్యారు. ఈ ప్రక్రియ పూర్తయితే ప్రమాదానికి సంబంధించిన అనేక ప్రశ్నలకు సమాధానాలు లభించే అవకాశం ఉంది.



## ఖాతాల్లో 'తల్లికి వందనం' డబ్బులు పడుతున్నాయ్.. తెదేపా పోస్ట్

అమరావతి: ఏపీ ప్రభుత్వం విడుదల చేసిన 'తల్లికి వందనం' నిధులు విద్యార్థుల తల్లులు, సంరక్షకుల ఖాతాలో జమ అవుతున్నాయి. ఈ మేరకు సోషల్ మీడియాలో తెదేపా పోస్ట్ చేసింది. "చెప్పిన విధంగా.. ఇచ్చిన మాట ప్రకారం ఖాతాల్లో 'తల్లికి వందనం' డబ్బులు పడుతున్నాయి" అని ఆ పార్టీ పేర్కొంది. ఇద్దరు పిల్లలు ఉన్న ఓ లబ్ధిదారు ఖాతాలో రూ.26 వేలు పడ్డాయని పేర్కొంటూ బ్యాంకు నుంచి మొబైల్‌కు వచ్చిన మెసేజ్‌ను తెదేపా పోస్ట్ చేసింది. మరో రూ.4 వేలు స్కూల్ ఖాతాలో పడ్డాయని తెలిపింది. 'తల్లికి వందనం' పథకాన్ని గురువారం నుంచి అమలు చేస్తున్న విషయం తెలిసిందే. రాష్ట్రవ్యాప్తంగా 35,44,459 మంది ఖాతాల్లో నిధులు జమచేస్తున్నట్లు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. ఒక్కో విద్యార్థికి రూ.15వేల చొప్పున విడుదల చేసింది. ఇందులో రూ.13వేలు లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు, మిగతా రూ.2వేలను ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం కలెక్టర్ల ఖాతాలకు జమచేస్తున్నారు.

## శ్రీవారి లడ్డూ ప్రసాదంపై అసత్య ఆరోపణలు చేస్తే కఠిన చర్యలు: తితిదే

తిరుమల: తిరుమల లడ్డూ ప్రసాదంపై సోషల్‌మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారంపై తిరుమల తిరుపతి దేవస్థానం(తితిదే) స్పందించింది. తెలంగాణలోని రంగారెడ్డి జిల్లాకు చెందిన నవీన్ కుమార్ చేస్తోన్న ఆరోపణలను ఖండించింది.

అవన్నీ అవాస్తవమని పేర్కొంది.

"జూన్ 8న స్వామివారి లడ్డూ ప్రసాదం తినేటప్పుడు నోటిలో గాయమైందని సదురు వ్యక్తి ఆరోపణలు చేశారు. వెంటనే స్పందించిన తితిదే సిబ్బంది అతడిని అంబులెన్స్‌లో తిరుమలలోని అశ్విని ఆసుపత్రిలో చేర్చి వైద్య పరీక్షలు చేశారు. అనంతరం స్విమ్స్‌లో కూడా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆ వ్యక్తి ప్రసాదం తింటూ.. తన నాలుకను తానే కొరుక్కోవడంతో నాలుకకు చిన్న గాయమైందని వైద్య పరీక్షల్లో తేలింది. అయినా, తితిదే నుంచి నష్టపరిహారం పొందాలనే దురుద్దేశంతో సదురు వ్యక్తి లడ్డూ ప్రసాదంపై సోషల్‌మీడియాలో అసత్య ఆరోపణలు చేస్తున్నట్టు గుర్తించాం. అతడి ఆరోపణలు తితిదే తీవ్రంగా ఖండిస్తున్నాం. ప్రజలను గందరగోళానికి గురిచేసేలా దురుద్దేశపూరిత చర్యకు పాల్పడిన నవీన్‌పై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం" అని తితిదే ఓ ప్రకటనలో పేర్కొంది.



# వేలాది విద్యార్థినీ, విద్యార్థులు యోగాసనాలతో పులకరించిన హేలాపురి..

**నిత్యయోగ..ఆరోగ్య మెగా.. అలరించిన యోగాముద్ర ఆకృతితో ప్రదర్శన..**

**ఏలూరు సర్. సి.ఆర్. రెడ్డి కళాశాలలో నిర్వహించిన విద్యార్థుల థీమ్ యోగాకు మంచి స్పందన..**

**కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, ఎమ్మెల్యేలు బడేటి చంటి, చింతమనేని ప్రభాకర్, జెసి పి. ధాత్రిరెడ్డి..**



ఏలూరు,జూన్,13 ( రాయల్ జర్నలిజం): ఏలూరు సర్. సి.ఆర్. రెడ్డి కళాశాలలో నిర్వహించిన విద్యార్థుల థీమ్ యోగాతో హేలాపురి నగరం పులకరించింది. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులతో ప్రదర్శించిన యోగముద్ర ఆకృతి అందరిని ఆకట్టుకుంది. విద్యార్థినీ, విద్యార్థుల థీమ్ యోగాకు మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నజిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఎమ్మెల్యేలు బడేటి రాధాకృష్ణ(చంటి), చింతమనేని ప్రభాకర్, జాయింట్ జెసి పి. ధాత్రిరెడ్డి, విజయవాడ ఆర్.టి.సి. రీజనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, ఏలూరు, దెందులూరు మార్కెట్ యార్డ్ చైర్మన్లు మామిళ్లపల్లి పార్ధసారధి, గారపాటి రామసీత, కార్పోరేషన్ కో-ఆప్షన్ మెంబరు ఎస్.ఎం.ఆర్. పెదబాబు, విద్యార్థినీ, విద్యార్థులతో కలిసి యోగాసనాలు వేశారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ నిత్యజీవితంలో యోగా భాగం కావాలని పేర్కొన్నారు. మనదేశ సంస్కృతిలో భాగమైన యోగా ప్రపంచ దేశాలు ఆచరిస్తున్నాయన్నారు. మే 21 నుంచి జిల్లా వ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఈనెల 21న విశాఖపట్నంలో నిర్వహించే అంతర్జాతీయ యోగాదినోత్సవరం అందరూ భాగస్వాములు కావాలన్నారు. ఏలూరు జిల్లాలో ఇప్పటివరకు 8,43,302 మంది ఎంతో ఉత్సాహంగా యోగా కార్యక్రమంలో భాగస్వాములు అవ్వడానికి తమపేర్లు రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు. ఈరోజు విద్యార్థుల థీమ్ తో నిర్వహించిన యోగా కార్యక్రమంలో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థినీ, విద్యార్థులను ప్రత్యేకంగా అభినందిస్తున్నానన్నారు. ఈనెల 14వ తేదీన కూడా జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ, వార్డు, సచివాలయాల పరిధిలో యోగాంద్ర మాస్ డిమాన్స్ట్రేషన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య(చంటి) మాట్లాడుతూ గత నెల రోజులుగా ప్రజలకు యోగాను పరిచయం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్, ఎన్నో కార్యక్రమాలు చేపట్టారన్నారు. యోగా మూలంగా కలిగి ఉపయోగాలను ప్రజలకు తెలియజేసి వారిలో యోగాపై ఆసక్తి కలిగించేందుకు యోగాంధ్ర కార్యక్రమం ఎంతో దోహదపడుతుందన్నారు. యోగాసనాలు జీవితంలో భాగం కావాలన్నారు. దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ యోగాపట్ల అందరూ అవగాహన పెంచుకుని యోగాసనాలు వేయడం వల్ల ఆరోగ్య మెరుగుపరుచుకోవచ్చన్నారు. తనకు యోగాపై అవగాహన ఇప్పటివరకు లేదని యోగాంధ్ర కార్యక్రమం ద్వారా యోగా వలన కలిగి ప్రయోజనాలు తెలుసుకుని తానుకూడా యోగాసనాలపై మక్కువ పెంచుకున్నానన్నారు. ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉండేందుకు యోగాసనాలు ఒక మంచి మార్గమన్నారు. విశాఖపట్నంలో ఈనెల 21న నిర్వహించే అంతర్జాతీయ యోగాదినోత్సవంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, ఏలూరు ఆర్డిఓ అచ్యుత అంబరీష్, ఏలూరు డిఎస్పీ డి. శ్రావణ్ కుమార్, డిఇఓ ఎం. వెంకట లక్ష్మమ్మ, సర్వశిక్షా అభియాన్ ఎపిసి కె. పంకజ్ కుమార్, ఆయూష్ డిడి లక్ష్మీసుభద్ర, డిఆర్డిఏ పిడి డా. ఆర్. విజయరాజు, నగరపాలక సంస్థ కమీషనరు ఎ. భానుప్రతాప్, ఎస్సీ కార్పోరేషన్ ఈడి ఎం. ముక్కంటి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎన్.ఎస్. కృపావరం, సెట్ వెల్ సిఇఓ ప్రభాకర్, జిల్లా బి.సి. సంక్షేమ అధికారి ఆర్.వి. నాగరాణి, పర్యాటక శాఖ మేనేజరు పట్టాభి, ఏలూరు ఇన్ చార్జి తహశీల్దారు గాయత్రి, పలువురు కార్పొరేటర్లు, మానవతా తదితర స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు,వివిధశాఖల అధికారులు, పెద్ద సంఖ్యలో విద్యార్థినీ, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.



# రుణాల పంపిణీలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధికారులు చేరుకోవాలి

## బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



బాపట్ల,జూన్ 13 ( రాయల్ జర్నలిజం) ప్రాధాన్యత రంగాలు, ప్రాధాన్యత లేని రంగాలకు 2025-26 ఆర్థిక సంవత్సరములో విస్తృతంగా రుణాలు ఇవ్వాలని వార్షిక ప్రణాళిక రూపొందించినట్లు జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. శుక్రవారం బాపట్ల కలెక్టరేట్లో బ్యాంకర్ల జిల్లా స్థాయి సమీక్షా సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది.రుణాల పంపిణీలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధికారులు నూరు శాతం చేరుకోవాలని కలెక్టర్ అన్నారు. గత సంవత్సరంలో రైతులకు ఒక లక్ష సీసీఆర్సి కార్డు లు జారీ చేయగా, అందులో కేవలం 23 వేల మందికి మాత్రమే రుణాలు మంజూరు చేశారని జిల్లా కలెక్టర్ బ్యాంకర్లకు తెలిపారు. ఈ సంవత్సరం లక్ష సీసీఆర్ సి కార్డుల మంజూరుకు లక్ష్యాలను నిర్దేశించారని, అందులో ఇప్పటివరకు 3,800 కార్డులు జారీ చేయడమైనదని ఆయన తెలిపారు. పాత సిసి ఆర్సి కార్డులను రెన్యువల్ చేయాలని వ్యవసాయ శాఖ అధికారికి జిల్లా కలెక్టర్ సూచించారు, సిసిఆర్సి కార్డు దారులకు 25-26 ఆర్థిక సంవత్సరంలో 200 కోట్లు రుణాలు ఇవ్వాలని, బ్యాంకు బ్రాంచీల ప్రకారం లక్ష్యాలను నిర్దేశించాలని జిల్లా కలెక్టర్ ఎల్డీఎంకు సూచించారు.పి యం సూర్యఘర్ పథకం అమలుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో చొరవ చూపిస్తున్నారని, ఆ ప్రకారంగా జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడానికి బ్యాంకులు లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ బ్యాంకర్లకు సూచించారు. జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడానికి ఈ పథకంలో స్వయం సహాయక గ్రూపు సభ్యులను చేర్చడమైనదని ఆయన తెలిపారు.




# చిత్తూరు, బెంగళూరు రహదారిలో ఘోర రోడ్డుప్రమాదం

## ఆరుగురు మృతి: దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు

చిత్తూరు,జూన్ 13 ( రాయల్ జర్నలిజం) చిత్తూరు, బెంగళూరు జాతీయ రహదారిలో జరిగిన ఘోర రోడ్డుప్రమాదం తనను తీవ్రంగా కలచివేసిందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఈ రోడ్డు ప్రమాదంలో మరణించిన మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.విజయవాడలో ఉన్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ..,గంగాధర నెల్లూరు తెలుగు దేశం పార్టీ నాయకుల ద్వారా దుర్ఘటనకు సంబంధించిన సమాచారాన్ని తెలుసుకున్నారు. మరీ ముఖ్యంగా జీడి నెల్లూరు నియోజకవర్గానికి చెందిన తెలుగు తమ్ముళ్లు మృత్యువాత పడటం పట్ల ఆయన తీవ్ర ఆవేదనకు గురయ్యారు. ఇలాంటి ఘటనలు జరగడం విచారకరమన్నారు.ఈ ఘటనలో వెదురుకుప్పం మండలం, ఆళ్లమడుగు చెందిన టీడీపీ నాయకులు కేశవులు రెడ్డి, ఎస్ఆర్ పురం మండలం, పుల్లూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రమేష్ కుమార్తె, బి.టెక్ చదువుతున్న తులసి మృతిచెందడం దురదృష్టకరమన్నారు. మృతులకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ...,గాయాలపాలైన వారికి అత్యవసర సేవలు అందించాలని ఆయన వైద్యులకు సూచించారు.బాధిత కుటుంబాలకు ప్రభుత్వం...పార్టీ అండగా నిలుస్తుందని భరోసానిచ్చారు.



# మాదకద్రవ్యాలు నివారిద్దాం మెరుగైన సమాజాన్ని నిర్మిద్దాం

కర్లపాలెం,జూన్ 13 ( రాయల్ జర్నలిజం) మాదకద్రవ్యాలను నివారించి మెరుగైన సమాజాన్ని నిర్మించాలని బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం ఎస్ఐ రవీంద్ర అన్నారు. శుక్రవరంనాడు ఈగల్ సెల్ సభ్యులతో కలిసి డ్రగ్స్ వద్దు అనే కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు రోజుకు మాదకద్రవ్యాల వినియోగం పెరుగు తుందని దీనివలన ఎందరో యువత చెడు మార్గంలో నడుస్తున్నారన్నారు. వ్యసనాలకు అలవాటు పడి తల్లిదండ్రులను ఇబ్బందులు గురి చేస్తూ వారి జీవితాలను నాశనం చేస్తున్న యువతకు




మాదకద్రవ్యాల నివారణపై ప్రత్యేక సదస్సులు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జిల్లా పోలీసు ఆధ్వర్యంలో ఈగల్ సేల్ సభ్యులు మాదకద్రవ్యాల నివారణపై కరపత్రాలు ముద్రించి ప్రజలలో అవగాహన కల్పించడం శుభ పరిణామం అన్నారు. పిల్లల పట్ల తల్లితండ్రులు కూడా ప్రత్యేక శ్రద్ధ వహించడంతో పాటు వారి నడవడికను గమనించాలని చెడు మార్గంలో పయనిస్తున్న పిల్లలను, విద్యార్థులను మార్చవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఈగల్ టీం ఇన్చార్జి దుర్గాప్రసాద్, సిబ్బంది ఉన్నారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ముమ్మర ఏర్పాట్లు

**విశాఖపట్నం:** జూన్ 21న జరగనున్న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలకు విశాఖపట్నం జాతీయ ఆతిథ్య నగరంగా ఎంపిక కావడంతో, నగరంలో ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నాయి. అందుకే అందరి చూపూ ఇపుడు విశాఖ పై ఉంది. ఈ కార్యక్రమానికి సంబంధించి ఆయుష్ మంత్రిత్వ శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సీనియర్ అధికారులతో కలిసి సమగ్ర క్షేత్ర పరిశీలన, సమీక్షా సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా ఆయుష్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి వైద్య డా. రాజేష్ కోటెచా, ఏపీ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి. కృష్ణబాబు నేతృత్వంలో అధికారులు రుషికొండ బీచ్, ఆర్కే బీచ్, ఆంధ్ర యూనివర్సిటీ, గీతం విశ్వవిద్యాలయం వంటి ప్రధాన వేదికలను సందర్శించారు. ఆయుష్ జాయింట్ సెక్రటరీ మోనాలిసా దాష్, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, ఆరోగ్య, పట్టణ ప్రణాళిక, వీఎంఆర్డీఏ తదితర శాఖల అధికారులు పాల్గొన్నా రు. కార్యక్రమంలో యోగా ప్రదర్శనలతోపాటు సాంస్కృతిక, విద్యా, ఆరోగ్య సంబంధిత కార్యక్రమాలు కూడా నిర్వహిం చనున్నట్లు అధికారులు తెలిపా రు. సమీక్షలో అంతర్‌శాఖల సమన్వయం, భద్రతా ఏర్పాట్లు,



మౌలిక వసతుల సిద్ధత, ప్రజల భాగస్వామ్యం తదితర అం శాలపై సుదీర్ఘ చర్చ జరిగింది. ప్రధా నమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన “చివరి మైలు వ్యక్తికి యోగా ను తీసుకెళ్లాలి” అనే పిలుపు మేరకు దేశవ్యాప్తంగా యోగా ఉద్యమం ఊపందుకుంటోంది. ఇందుకు అనుగుణంగా “యో గాంధ్ర” అనే వినూత్న రాష్ట్ర ప్రణాళికను ఆంధ్రప్రదేశ్ ప్రభు త్వం చేపట్టింది. దీనిలో భాగం గా రాష్ట్రవ్యాప్తంగా రెండు కోట్ల మందికి పైగా పౌరులకు యోగా సాధనను చేరవేయడం లక్ష్యంగా పెట్టుకుంది.

**యోగాంధ్ర కార్యక్రమ ముఖ్యాంశాలు:**

లక్ష ప్రదేశాల్లో యోగా శిబిరాలు. పాఠశాలలు, విశ్వవిద్యాలయాల్లో అవగాహన కార్యక్రమాలు. 20 లక్షల యోగా అభ్యాసకుల శిక్షణ. విశాఖపట్నంలో ఐదు లక్షల మందితో వేడుకలు ఘనంగా సాగనున్నాయి. ఈ సందర్భంగా ఆయుష్ మంత్రిత్వ శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చురుకైన భాగస్వామ్యాన్ని ప్రశంసించింది. భారతీయ సంప్రదాయంలో పాతుకుపోయిన యోగాను గ్లోబల్ వెల్‌నెస్ ఉద్యమంగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయం అని పేర్కొంది. “యోగా ఫర్ వన్ ఎర్త్, వన్ హెల్త్” నినాదంతో భారతదేశం సమగ్ర ఆరోగ్య దిశగా ముందుకెళ్తున్న సందర్భంలో, విశాఖపట్నం ప్రపంచవ్యాప్తంగా ఈ ఉద్యమానికి వేదికగా మారడానికి సిద్ధమవుతోంది. జిల్లా పర్యటనలో భాగంగా రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులతో రాష్ట్ర నోడల్ అధికారి ఎం.టి. కృష్ణబాబు ఏయూ కన్వెన్షన్ హాలు సమీపంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ లో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. సమన్వయం వహించి యోగా దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమీక్షకు ముందు జిల్లాలోని పలు ప్రాంతాల్లో క్షేత్రస్థాయి సందర్శన చేశారు.

# అబ్దుల్ కలాం ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు



కర్లపాలెం,జూన్ 13( ( రాయల్ జర్నలిజం) కర్లపాలెం మండలంలో ప్రతి శుక్రవారం సేవా కార్యక్రమంలో భాగంగా న్యూజివీడు ఐఐటీ లో ప్రతిభకనబరచిన షేక్ రిహన్,పదవ తరగతిలో మండల ఫస్టు మార్కులు సాధించిన సయ్యద్ అల్తాఫ్ కు శాలువా పూలమాలలతో ఫౌండేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు.స్వీట్స్ తినిపించారు.ఈ కార్యక్రమంలో పఠాన్ అహ్మద్ బాష,మాజీ ఎంపీటీసీ షేక్ బాజి , షేక్ మస్తాన్ వలి (రిటైడ్ ఆర్మీ ) ,పఠాన్ కరిముల్లా, పఠాన్ మహబూబ్ ఖాన్, షేక్ జిలాని, షేక్ హాబీబ్, సయ్యద్ అన్వర్,షేక్ నబి ,రియాజ్ బేగ్ పాల్గొన్నారు.

# మదర్ థెరిసా పాఠశాలలో జనసేన పార్టీ తరపున పాఠ్య పుస్తకాల పంపిణీ

## విద్య అభివృద్ధిలో భాగంగా జనసేన సేవా కార్యక్రమం



కాకినాడ,: స్థానిక 9వ డివిజన్ గుడారిగుంట మదర్ థెరిసా ఉన్నత పాఠశాలలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 9వ డివిజన్ జనసేన పార్టీ అధ్యక్షుడు టివివి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై పుస్తకాలు పంపిణి చేశారు.ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు విఎస్ఎల్ రాజును, పాఠశాల ఉపాధ్యాయులను టివివి సత్యనారాయణ సత్కరించారు. పాఠశాల సమస్యలను అడిగి తెలుసుకుని, పరిష్కారం కోసం తన తరపున కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.టివివి సత్యనారాయణ మాట్లాడుతూ, “గతంలో జనసేన పార్టీ తరపున పాఠశాలకు భోజన ప్లేట్లు, సీలింగ్ ఫ్యాన్లు, వాటర్ ట్యాంకులు అందించడం జరిగిందని. ప్రస్తుతం ప్రధానోపాధ్యాయులు సూచించిన సైకిల్ పార్కింగ్, మైక్ సిస్టం, పెరుగుతున్న విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని కొత్త తరగతి గదుల నిర్మాణం వంటి సమస్యలను స్థానిక ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.విద్య పట్ల నిబద్ధత, సమాజ సేవ పట్ల ఆకాంక్ష కలిగిన జనసేన పార్టీ, ఇలా విద్యార్థుల భవిష్యత్తుకు భద్రత కల్పిస్తూ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తోందని సత్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన సిటీ సహాయ కార్యదర్శి కటారి శ్రీను, 9వ వార్డు జనసేన ప్రధాన కార్యదర్శి ములికి శ్రీనివాస్, స్కూల్ కమిటీ చైర్మన్ కొండ శ్రీనివాస్, నక్క స్వామి, నక్క శీను బాబు, కన్నాటి రాంబాబు, జక్కి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఎన్‌హెచ్ 65 విస్తరణ....

## భాగస్వామ్య పక్షాల అభిప్రాయాలతో తుది డీపీఆర్: విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)



కంచికచర్ల జూన్ 13 :విజయవాడ – హైదరాబాద్ సెక్షన్ లో జాతీయ రహదారి ఎన్‌హెచ్ 65ను ఆరు లైన్ల రహదారిగా విస్తరణలో భాగంగా భవిష్యత్తులో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా తుది డీపీఆర్‌ను పక్కాగా రూపొందించాలని పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ అధికారులకు సూచించారు.నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో హైదరాబాద్ – విజయవాడ ఎన్ హెచ్ 65 రహదారిని భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఆరు లైన్లుగా విస్తరించే ప్రాజెక్టుకు సంబంధించి శుక్రవారం నగరంలోని కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ఎన్ హెచ్‌ఎఐ, రెవెన్యూ, ఆర్ అండ్ బి, నగరపాలక సంస్థ తదితర శాఖలతో ఐకాన్స్ ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ రూపొందించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)ను భాగస్వామ్య పక్షాలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ మాట్లాడుతూ హైదరాబాదు నుండి విజయవాడ సెక్షన్ లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను కలుపుతూ 226 కిలోమీటర్ల మేర ఎన్ హెచ్ 65 రహదారిని ఆరు లైన్ల రహదారిగా విస్తరించడం శుభపరిణామన్నారు. అయితే ప్రాజెక్టు రూపొందించడంలో అన్ని శాఖల సలహాలు సూచనలను పరిగణలోకి తీసుకోవాలన్నారు. భవిష్యత్తులో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ప్రాజెక్ట్ రిపోర్ట్ పక్కాగా ఉండాలన్నారు. ప్రస్తుత ట్రాఫిక్ సమస్యను, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని విస్తరణలో అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలలో ప్రధాన వాణిజ్య, పరిశ్రమ కేంద్రాలు, వ్యవసాయ క్షేత్రాలు ఎక్కువగా ఉండటంతో వ్యాపార వాణిజ్య కూడల్లుగా ప్రసిద్ధి చెందుతున్నాయన్నారు. ఎన్ హెచ్ 65 రహదారిలోని తెలంగాణ రాష్ట్రం మందోళ్ళ గూడెం గ్రామం నుండి ప్రారంభమై ప్రధానంగా చౌటుప్పల్, చిట్యాల, నార్కెట్ పల్లి, నకిరేకల్, సూర్యారావుపేట, కోదాడ మీదుగా నందిగామ, కీసర, పరిటాల, మూలపాడు, ఇబ్రహీంపట్నం నుండి గుంటుపల్లి విలేజ్ వరకు 266 కిలోమీటర్లను ఆరు లైన్ల రహదారిగా విస్తరించనున్నారన్నారు. తరచూ ప్రమాదాలు జరిగే గుర్తించిన ప్రాంతాల్లోని బ్లాక్ స్పాట్స్ వద్ద విస్తరణలో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అవసరమైన చోట మేజర్, మైనర్, వంతెనలు, అండర్ పాస్ లు, రైల్వే క్రాసింగ్ వద్ద రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణాలు టోల్ ప్లాజాలు, బస్ బే, ట్రక్ లేబైలు తదితర నిర్మాణాలలో సంబంధిత శాఖలను ముందుగా సంప్రదించి వారి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలన్నారు. ఇబ్రహీంపట్నం నుండి గొల్లపూడి వరకు హెవీ ట్రాఫిక్ ను దృష్టిలో పెట్టుకొని విస్తరణ ఉండాలన్నారు. బెంజ్ సర్కిల్ నుండి ఆటోనగర్ వరకు డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడంతో వర్షపు నీరు రహదారులపై ప్రవహించడాన్ని తక్షణమే పరిష్కరించి తగు చర్యలు తీసుకోవాలని ఎన్ హెచ్ ఏ ఐ అధికారులను పార్లమెంట్ సభ్యులు ఆదేశించారు. నోవాటెల్ హోటల్ వద్ద సర్వీస్ రోడ్డుకు అలైన్మెంట్ పూర్తయిందని, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులకు పొజిషన్ హ్యాండ్ ఓవర్ చేయాలని అన్నారు.

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ..**

ఆరు లైన్ల రహదారి విస్తరణలో సంబంధిత శాఖల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా డీపీఆర్ రూపొందించడం జరిగిందన్నారు. శాఖల సమన్వయంతో విస్తరణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. విస్తరణకు అవసరమైన భూసేకరణకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ, విజయవాడ మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర, డిఆర్ఓ ఎం.లక్ష్మీనరసింహం, శాసనసభ్యులు గద్దె రామ్మోహన్, శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), వసంత కృష్ణ ప్రసాద్, తంగిరాల సౌమ్య, డిసిపి ట్రాఫిక్ ఎం. కృష్ణమూర్తి నాయుడు. యన్ హెచ్ ఎఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం.విద్యాసాగర్, నందిగామ ఆర్డీవో కె.బాలకృష్ణ, ఆర్ అండ్ బి ఎస్ఈ జీబీ భాస్కరరావు, సంబంధిత మండలాల తహసిల్దార్లు ఉన్నారు.



# అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో సుమారు 290 మంది మృతి చెందడం చాలా విచారకరం

## ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ జూన్ 13 :అహ్మదాబాద్ నుండి లండన్ వెళున్న ఎయిర్ ఇండియా విమానం ప్రమాదానికి గురికావడం తీవ్ర బాధాకరం అందునా సుమారు 290 మంది మృతి చెందటం తీవ్ర దిగ్భ్రాంతిని కలగచేసిందని ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య శుక్రవారం నాడు వారి కార్యాలయంలో తెలియజేస్తూ మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి,లాల్ బహుదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కోట వీరబాబు మరియు కూటమినేతలతో కలిసి చనిపోయిన మృతులకు మౌనం పాటించిన ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గారు మాట్లాడుతూ ఇటువంటి సంఘటన జరగడం చాలా విషాదకరమని ప్రమాదంలో మృతి చెందిన వారికి నివాళు లు అర్పిస్తూ.. వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు. గాయపడ్డ క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని.. వారి కుటుంబాలకు మనోధైర్యం ప్రసాదించాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నట్లు తెలియజేశారు.

# మంత్రి నారాయణ కు జన్మదిన వేడుకను విజయవంతం చేయండి



**నెల్లూరు, :**

నెల్లూరు నగరం లోని సండే మార్కెట్ దగ్గర యాక్ట్ ఆఫీసు అనిల్ కుమార్ రెడ్డి బిల్డింగ్ పక్క న గాంధీనగర్ వీధి లోని ది నెల్లూరు అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంకు ఎదురు గా గల విజయ శ్రీ బ్యాంకు నందు శ్రేయోభిలాషులు అబిమానులు ఎన్ డి ఏ కూటమి నాయకులు తో పురపాలక శాఖా మంత్రి నెల్లూరు సిటీ శాసన సభ్యులు పొంగూరు నారాయణ గారి జన్మదిన వేడుకలు నెల్లూరు సిటీ కి చెందిన గునసాని శ్రీనివాసులు నాయకత్వంలో జన్మదిన వేడుకను ఆదివారం ఉదయం జరగనుంది.కావున అభిమానులు శ్రేయోభిలాషులు టీడీపీ బిజెపి జనసేన ఎన్ డి ఏ కూటమి నాయకులు కార్యకర్తలు విజయశ్రీ బ్లడ్ బ్యాంకులో జరిగే నారాయణ గారి జన్మదిన వేడుకలో పాల్గొని విజయవంతం చేయండి.

# వాహన రికార్డులు లేని వాహనాలు త్రిబుల్ రైడింగ్ లు పై పోలీస్ లు కేసు నమోదు

**నెల్లూరు – సైదాపురం,తొలి ఉదయం దినపత్రిక జూన్ 13**

సైదాపురం మండలం తూర్పు పుండ్ల రోడ్డు లో సైదాపురం ఎస్ ఐ క్రాంతి కుమార్ సరైన పత్రాలు లేని వాహనాల పై పోలీస్ లు ఫైన్ విధించారు.శుక్రవారం సాయంత్రం త్రిబుల్ రైడింగ్ వెళ్ళే వాహనాలు ఆపి కౌన్సిలింగ్ యిచ్చారు.18 ఏళ్లు లోపు డ్రైవింగ్ లైసెన్స్ లేని పిల్లలు వాహనాలు నడిపితే కేసులు నమోదు చేసి చర్యలు తప్పవని హెచ్చరించారు.సరైన పత్రాలు డ్రైవింగ్ లైసెన్సులు తో వాహనాలు నడపాలని వాహన చోదకులకు ఆయన హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఎస్ ఐ వెంట రైటర్ నరేష్, శ్రీనివాసులురెడ్డి కిషోర్ తదితరులు వున్నారు.



# సైదాపురం మండలం నూతన తహాశీల్దార్ గా ఎం సుభద్ర బాధ్యతలు



**నెల్లూరు –:**

సైదాపురం మండలం నూతన తహశీల్దార్ గా ఎం సుభద్ర శుక్రవారం సాయంత్రం 5.30 కు బాధ్యతలుస్వీకరించారు.సాదారణ బదిలి లో భాగంగా ఉదయగిరి నుండి సైదాపురం మండలం కు తహశీల్దార్ గా బదిలీ పై వచ్చారు.ఇక్కడ తహశీల్దార్ గా పని చేసిన ఈ రమాదేవి మనుబోలు మండలం తహశీల్దార్ గా బదిలీ పై వెళ్ళారు. నూతన తహశీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన ఎం సుభద్ర మీడియా తో మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటానని ఏ సమస్యలు ఉన్నా ఎప్పటికప్పుడు పరిష్కారం కు చర్యలు తీసుకుంటానని చెప్పారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు అమ్మినేని సుబ్రమణ్యం నాయుడు,పాములూరు శ్రీనివాసులు నాయుడు ల ఆద్వర్యం లో ఆ పార్టీ నాయకులు నూతన తహశీల్దారు ను కలిసి శాలువా తో సత్కరించి బొకే స్వీట్ లను అందించి ఆమె కు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం వారు పరిచయం చేసుకున్నారు.

# నూతన తహశీల్దార్ ఎం సుభద్రకు స్వాగతం పలికిన కార్యాలయం రెవెన్యూ అధికారులు



**నెల్లూరు – సైదాపురం,:**

సైదాపురం మండలం నూతన తహశీల్దార్ గా సైదాపురం మండలానికి సాదారణ బదిలి లో ఉదయగిరి నుండి వచ్చిన ఎం సుభద్రకు ఆర్ ఐ ప్రదీప్ కుమార్ ఆద్వర్యం లో కార్యాలయం అధికారులు గ్రామ రెవిన్యూ సచివాలయం సిబ్బంది బొకే అందించి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన తహశీల్దార్ కు బాధ్యతలు అప్పగించి సైదాపురం మండలం లో ప్రజా గ్రీవెన్స్ వినతులు పరిష్కారం చేసినవి పెండింగ్ వున్న వాటిని నూతన తహశీల్దార్ దృష్టికి తీసుకు వెళ్ళారు.

# సమాజ సేవ యజ్ఞ సమానం

## బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలూరి సుబ్రహ్మణ్యం...



కాకినాడ, : సమాజానికి సేవ చేయడం యజ్ఞానికి సాటివంటిదని, నిరుపేదలు, వృద్ధులకు సేవ చేయడం మానవత్వానికి ప్రతీకగా నిలుస్తుందని కాకినాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలూరి సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. శనివారం కాకినాడ శివారు రామేశ్వరంలో బాలాజీ చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభోత్సవ వేడుకలో ఆయన ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు ఈ ట్రస్ట్‌ను ప్రముఖ అడ్వకేట్ గునిపే బాలాజీ చైర్మన్‌గా, శ్రీమతి గునిపే హేమలత ఆర్గనైజింగ్ ట్రస్టీగా ఏర్పాటు చేశారు. ఈ వేడుకలో ప్రముఖ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గునిపే విజయ సత్యానంద్ నేతృత్వంలో, రెవరెండ్ గునిపే విజయ్ రాజు మరియు పలువురు స్థానిక పాస్టర్లు ట్రస్ట్ ప్రారంభానికి సహకరించారు.సేవా కార్యక్రమాలకు మద్దతుగా ప్రముఖులు దాతృత్వాన్ని చూపారు. ఏలూరి సుబ్రహ్మణ్యం రూ.10,000, ప్రిన్సిపాల్ ప్రసాద్ రూ.5,000, వైసీపీ నాయకులు రాయుడు ఆనంద్ రూ.3,000, డాక్టర్ అజయ్ కుమార్ రూ.2,000 విరాళం ప్రకటించారు.ఈ సందర్భంగా న్యాయవాదుల్లో సేవా భావనకు మోడల్‌గా నిలుస్తూ, పేదల పట్ల నిబద్ధతను చాటిన ఏలూరి సుబ్రహ్మణ్యం నాయకత్వం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి అజయ్ కుమార్, పి. రాజీ, వెల్ఫేర్ ఆఫీసర్ మేకల సత్యనందం, జనసేన నాయకులు పాండ్రంకి రాజు, వడ్డి శ్రీనివాస్, కొల్లాబత్తుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNLISAM

# రైలు బోగీలో మహిళకు పురిటి నొప్పులు.. పండంటి బిడ్డ జననం



హైదరాబాద్: తెలంగాణలోని నిర్మల్ జిల్లా బాసర రైల్వేస్టేషన్ వద్ద గురువారం రైలులోని బోగిలో ఒక మహిళ ప్రసవించింది. పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. మహారాష్ట్ర ధర్మాబాద్ మండలం కర్మెళ్లికి చెందిన గర్భిణి నాగేశ్వరి(32) నిజామాబాద్ ఆస్పత్రిలో చూయించుకుని తిరిగి తమ గ్రామానికి వెళ్లేందుకు కాచిగూడ–నాగర్‌సోల్ రైలు ఎక్కింది.రైలు బసర వద్దకు రాగానే ఆ మహిళకు పురిటి నొప్పులు ప్రారంభమయ్యాయి. దీంతో అప్రమత్తమైన కుటుంబసభ్యులు రైల్వే పోలీస్ సురేశ్, స్టేషన్ మేనేజర్ రవీందర్‌కు సమాచారం అందించారు. అప్పటికే మహిళ పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. వారిని అంబులెన్స్‌లో భైంసా ఏరియా ఆస్పత్రికి తరలించారు. తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నారని అంబులెన్సు పైలట్ నవీన్ పేర్కొన్నారు. అయితే సకాలంలో స్పందించిన రైల్వే అధికారులకు, సిబ్బందికి, ప్రయాణికులకు దంపతులు అభినందనలు తెలిపారు.

# కరీంనగర్ వాసులకు గుడ్ న్యూస్.. ఇక తిరుపతికి ప్రత్యేక రైలు.. ఫలించిన పొన్నం కృషి..




హైదరాబాద్: కరీంనగర్ నుండి తిరుపతికి వెళ్లే భక్తులకు శుభవార్త! మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి మేరకు కరీంనగర్ నుండి తిరుపతికి ప్రత్యేక రైలు సర్వీసులు ప్రారంభమయ్యాయి. జూలై 6 నుండి 27 వరకు ఈ రైళ్లు నడుస్తాయి. ఉత్తర తెలంగాణ ప్రాంతం నుండి తిరుపతికి వెళ్లే భక్తులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి పొన్నం కోరారు. ఈ ప్రత్యేక రైలు సర్వీసు వివరాలు మీకోసం.తిరుమల శ్రీవారిని దర్శించుకోవడానికి దేశంలోని అనేక ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వస్తుంటార. తెలంగాణ నుంచి కూడా నిత్యం వేల సంఖ్యలో తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్తుంటారు. అయితే రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుంచి తిరుమలకు నేరుగా రైలు సర్వీసులు లేవు. దీంతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తిరుమలకు నేరుగా రైలు మార్గంలేని ప్రాంతాల్లో కరీంనగర్ కూడా ఉంది. కానీ ఇప్పుడా ఇబ్బంది తొలగిపోనుంది. మంత్రి పొన్నం ప్రభాకర్ కృషి వల్ల కరీంనగర్ వాసులు ఇక తమ జిల్లా నుంచే నేరుగా తిరుపతికి వెళ్లవచ్చు. ఆ వివరాలు.తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి మేరకు.. కరీంనగర్ నుంచి తిరుపతికి ప్రత్యేక రైలు సర్వీసులు ప్రారంభమయ్యాయి. కరీంనగర్ నుంచి తిరుపతికి.. అలానే తిరుపతి నుంచి కరీంనగర్‌కి 4 చొప్పున 8 ప్రత్యేక రైలు సర్వీసులు ప్రారంభం అయ్యాయి. ఈ ప్రత్యేక రైలు సర్వీసుల ప్రారంభం వెనక మంత్రి పొన్నం కృషి ఎంతో ఉంది. కరీంనగర్ నుంచి తిరుపతికి ప్రత్యేక రైలు సర్వీసు నడపాలని పొన్నం ప్రభాకర్ గతంలో అనేక సార్లు కేంద్ర రైల్వే మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఇక తాజాగా రైల్వే శాఖ పొన్నం రిక్వెస్ట్‌పై స్పందించింది. కరీంనగర్ నుంచి తిరుపతికి ప్రత్యేక రైలు సర్వీసు ప్రారంభించింది. దీనికి సంబంధించి గురువారం అనగా జూన్ 12న ఉత్తర్వులు జారీ చేశారు. ఇక ఈప్రత్యేక రైలు జులై 6–27 తేదీల మధ్య నడిపించనున్నారు.ఈ ప్రత్యేక రైళ్లు.. ఆదివారం రాత్రి 7:45 గంటలకు తిరుపతి నుండి బయలుదేరతాయి. ఆతర్వాత మరుసటి రోజు అనగా సోమవారం ఉదయం 10:00 గంటలకు కరీంనగర్ పట్టణానికి చేరుకుంటాయని అధికారులు తెలిపారు. అలానే కరీంనగర్ నుంచి తిరుపతి వెళ్లే ప్రత్యేక రైలు విషయానికి వస్తే.. ఇవి సోమవారం సాయంత్రం 5:30 కి కరీంనగర్ నుంచి ప్రయానం ప్రారంభిస్తాయి. మరుసటి రోజు అనగా మంగళవారం ఉదయం 8:25 కి తిరుపతి చేరతాయని అధికారులు తెలిపారు. ప్రయాణికుల రద్దీని బట్టి ఈ ప్రత్యేక రైలు సర్వీస్‌ను సాధారణ రైలు సర్వీసులుగా కొనసాగించే అవకాశం ఉందని అధికారులు అంటున్నారు.తన రిక్వెస్ట్ మన్నించి.. కరీంనగర్ నుంచి తిరుపతికి ప్రత్యేక రైలు వేసిందుకుగాను.. కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో పాటుగా ఇందుకు సహకరించిన కేంద్ర మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌లకు మంత్రి పొన్నం ప్రభాకర్ ధన్యవాదాలు తెలిపారు. ఉత్తర తెలంగాణ నుంచి తిరుమల వెళ్లాలనుకునే భక్తులు ఈ ప్రత్యేక రైలు సర్వీసును ఉపయోగించుకోవాలని కోరారు.

# ఏపీ గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులకు షాక్.. కొత్త రూల్ అమలు, ఇక అలా కుదరదు




అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీలకు మార్గదర్శకాలు విడుదల చేసింది. ఐదేళ్లు పూర్తి చేసిన ఉద్యోగులకు బదిలీ తప్పనిసరి చేస్తూ, సొంత మండలంలో పోస్టింగ్ ఇవ్వకూడదని ఆదేశించింది. జులై 30లోగా ఈ ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్లకు సూచించింది. అంధులు, వికలాంగుల పిల్లల తల్లిదండ్రులకు, ఇతర తీవ్ర అనారోగ్యాలున్న వారికి బదిలీల్లో ప్రాధాన్యం ఇవ్వనున్నారు. భార్యాభర్తలిద్దరూ ఉద్యోగులైతే దగ్గర ప్రాంతాలకు బదిలీ చేస్తారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రామ/వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీలకు సిద్ధమైంది.. ఈ మేరకు కొత్త మార్గదర్శకాలు విడుదల చేసింది. 2025 మే 31 నాటికి ఒకే సచివాలయంలో ఐదేళ్లు పూర్తి చేసిన ఉద్యోగులకు బదిలీ తప్పనిసరి చేసింది. అలాగే సొంత మండలంలో పోస్టింగ్ ఇవ్వకూడదని.. బదిలీ అయిన ఉద్యోగుల వివరాలను జులై 10లోగా హెచ్ఆర్ఎంఎస్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించింది. ఒకవేళ బదిలీల తర్వాత కూడా సచివాలయాల్లో ఉద్యోగులు ఎక్కువగా ఉంటే.. వారిని ప్రస్తుతం ఉన్నచోటే కొనసాగిస్తారు. దీనికి సంబంధించిన పూర్తి అధికారాలను కలెక్టర్లకు అప్పగించింది. ఈ ప్రక్రియను ఈ నెల 30లోగా పూర్తి చేయాలని ప్రభుత్వం కలెక్టర్లకు సూచించింది.బదిలీల్లో కొందరికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుంది. అంధులు, మానసిక వికలాంగులైన పిల్లల తల్లిదండ్రులు, 40 శాతానికి పైగా అంగవైకల్యం ఉన్నవారు, క్యాన్సర్, ఓపెన్ హార్ట్ సర్జరీ, న్యూరో సర్జరీ, కిడ్నీ మార్పిడి చేయించుకున్నవారు, గిరిజన ప్రాంతాల్లో రెండేళ్లకు పైగా పనిచేసినవారికి ప్రాధాన్యం ఉంటుంది. వీరితో పాటుగా కారుణ్య నియామకాల కింద ఉద్యోగాలు పొందిన వారికి కూడా ప్రాధాన్యం ఇస్తారు. ఒకవేళ భార్యాభర్తలు ఇద్దరూ ఉద్యోగులైతే కనుక వారిని వీలైనంత వరకు దగ్గర ప్రాంతాలకు బదిలీ చేయాలని సూచించారు. వీరందరి బదిలీలను రిక్వెస్ట్ ట్రాన్స్‌ఫర్లుగా పరిగణిస్తారు.. ఈ మేరకు వారందరికి ట్రావెల్ అలవెన్స్ కూడా ఇస్తారు. ఐటీడీఏ ప్రాంతాల్లో మొదట ఖాళీలను నింపాలని.. వెనుకబడిన ప్రాంతాల్లో ఖాళీల భర్తీకి ప్రాధాన్యం ఇవ్వాలని ప్రభుత్వం సూచించింది. ఐటీడీఏ ప్రాంతాల నుంచి బదిలీకి సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నారు. బదిలీ అయిన వారి స్థానంలోకి వేరొకరు వచ్చి చేరాకే వారిని రిలీవ్ చేయాలని ఆదేశించింది ప్రభుత్వం.ఏపీ ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగుల హేతుబద్ధీకరణ, బదిలీలను ఒకేసారి చేస్తోంది. ఈ బదిలీలను హేతుబద్ధీకరణకు సంబంధించిన జీవోలను అనుసరించి చేయాలని కలెక్టర్లకు ప్రభుత్వం సూచనలు చేసింది. ఇప్పటికే ప్రభుత్వం జనాభా ప్రకారం గ్రామ, వార్డు సచివాలయాలను కొన్ని కేటగిరీలుగా విభజించింది. ' 'ఏ' కేటగిరి సచివాలయాల్లో ఆరుగురు, 'బీ' కేటగిరిలో ఏడుగురు, 'సీ' కేటగిరిలో ఎనిమిది మంది ఉద్యోగులను ఉంచాలి' అని నిర్ణయించింది. ఈ మేరకు బదిలీల్లో ఈ మార్గదర్శకాలను కలెక్టర్లు పాటించనున్నారు. ఒకవేళ హేతుబద్ధీకరణ, బదిలీల ప్రక్రియ తర్వాత సచివాలయాల్లో మిగిలిన ఉద్యోగులను ఇతర ప్రభుత్వ శాఖలకు డిప్యుటేషన్లపై పంపాలని నిర్ణయించారు. గత ప్రభుత్వం ఒక్కో గ్రామ, వార్డు సచివాలయంలో 8 నుంచి 12 మంది వరకు ఉద్యోగులను నియమించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఆ సంఖ్యను 6 నుంచి 8కి తగ్గించింది.

# అహ్మదాబాద్ విమాన ప్రమాదం వెనుక వారి హస్తం, కుట్ర కోణం.. కేఏ పాల్ సంచలన వ్యాఖ్యలు



అమరావతి : అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇది ఉగ్రవాదుల దాడి అయి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో 242 మంది ప్రయాణికులు మరణించడం బాధాకరమని, దీనిపై వెంటనే విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఎయిరిండియా విమానం కూలిపోయిన ఘటనలో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపాణి సహా 242 మంది మరణించారు.భారత్‌లో తీవ్ర విషాదాన్ని నింపిన అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ ప్రమాదం వెనుక కుట్ర కోణం ఉందంటూ అనుమానం వ్యక్తం చేశారు. అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో 242 మంది ప్రయాణికులు చనిపోవడం బాధాకరమన్నారు. ఈ ఘటనను చూస్తే ఉగ్రవాదుల దాడిగా అనుమానం వ్యక్తం చేశారు. తనకు ఉన్న గ్లోబల్ ట్రావెలింగ్ ఎక్స్‌పీరియన్స్‌తో చెబుతున్నానని.. తనకు సొంతంగా ఎయిర్‌క్రాఫ్ట్ ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ అనుభవాన్ని బట్టి ఈ విషయాన్ని చెబుతున్నాను అన్నారు. ఈ ఘటనపై వెంటనే విచారణ చేయాలని.. చనిపోయినవారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటన జరగడం దురదృష్టకరమని.. ఈ ప్రమాదంలో చనిపోయినవారికి సంతాపం తెలిపారు. కేఏ పాల్ ఈ ఘటనపై అనుమానం వ్యక్తం చేస్తూ తన ఎక్స్ (ట్విట్టర్) అకౌంట్‌లో వీడియోను ట్వీట్ చేశారు.గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం జరిగింది. ఎయిరిండియా బోయింగ్ విమానం లండన్‌కు బయలుదేరింది. టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కుప్పకూలి మంటల్లో కాలిపోయింది. ఈ ఘటనలో మొత్తం 242మంది చనిపోయారు.. వీరిలో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపాణి కూడా ఉన్నారు. ఈ విమానం మధ్యాహ్నం 1.38 గంటలకు అహ్మదాబాద్ విమానాశ్రయం నుండి బయలుదేరింది.. టేకాఫ్ అయ్యాక కొద్దిసేపటికే కుప్పకూలింది. విమానాశ్రయం సమీపంలోని మేఘానీనగర్‌లో ఇది వైద్యులు, నర్సింగ్ సిబ్బంది ఉండే భవనంపై కూలిపోయింది.విమానం కూలిన వెంటనే పెద్ద ఎత్తున మంటలు చెలరేగి.. నల్లటి పొగలు ఆ ప్రాంతాన్ని కమ్మేశాయి. అయితే ఈ విమాన ప్రమాదం నుంచి ఒక ప్రయాణికుడు మాత్రమే గాయాలతో బయటపడ్డాడు. మిగిలిన వారంతా ప్రాణాలు కోల్పోయారు. అయితే విమానం కుప్పకూలిన భవనంలో ఉన్న బీజే మెడికల్ కాలేజీలో మెడికోలు కూడా చనిపోయినట్లు తెలుస్తోంది. ఈ విమానం కూలిపోతున్న సమయంలో ఒక వ్యక్తి తన మొబైల్ ఫోన్‌లో వీడియోను రికార్డ్ చేయడంతో వైరల్ అయ్యింది. ఈ ఘ ప్రమాదంపై రాష్ట్రపతి, ప్రధానమంత్రి ఇతర ప్రముఖులు ఈ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షా, కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు హుటాహుటిన అహ్మదాబాద్ వెళ్లారు. ప్రమాద స్థలాన్ని పరిశీలించి.. అక్కడ సహాయక చర్యల్ని పర్యవేక్షించారు.ఈ విమాన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన బాధితుల కుటుంబాలకు అండగా ఉంటామంది ఎయిరిండియా. ఈ ఘటనపై దర్యాప్తునకు పూర్తిగా సహకారం అందిస్తామన్నారు. ఈ ప్రమాదం తర్వాత హాట్‌లైన్ నంబర్ (1800 5691 444)ను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. అయితే విమాన ప్రయాణికుల సమాచారం కోసం కేటాయించిన హాట్‌లైన్ నంబర్‌కు ఫోన్లు చేయొద్దని ఎయిరిండియా కోరింది.

# యాదాద్రి భక్తులకు బ్యాడ్‌న్యూస్.. వ్రత టికెట్ ధర భారీగా పెంపు



హైదరాబాద్: యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో సత్యనారాయణ వ్రతాల టికెట్ ధరలను రూ.800 నుంచి రూ.1000కి పెంచుతూ ఈవో ఉత్తర్వులు జారీ చేశారు. పెంచిన టికెట్‌పై స్వామివారి శేష వస్త్రాలు, విగ్రహ ప్రతిమ ఇవ్వనున్నారు. భక్తులకు పులిహోర, లడ్డూ ప్రసాదం ఉచితంగా పంపిణీ చేసేందుకు దేవస్థానం ట్రయల్ నిర్వహించనుంది. హుండీల ద్వారా రూ.4.47 కోట్ల ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఆలయ సర్కిళ్లకు ప్రత్యేక పేర్లు పెట్టారు.%తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామిని సందర్శించుకోవడానికి నిత్యం వేల సంఖ్యలో భక్తులు తరలి వస్తుంటారు. ఇక పండుగలు, ప్రత్యేక పర్వదినాలు, వీకెండ్స్‌లో రద్దీ భారీగా ఉంటుంది. యాదాద్రి ఆలయానికి వచ్చే భక్తుల్లో ఎక్కువ మంది ఇక్కడ సత్యనారాయణస్వామి వ్రతం చేయించుకోవడానికి ఆసక్తి చూపుతారు. ఈ క్రమంలో ఆలయ దేవస్థాన అధికారులు నర్సన్న భక్తులకు బ్యాడ్‌న్యూస్ చెప్పారు. వ్రతం టికెట్ ధరను భారీగా పెంచుతూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆ వివరాలు.యాదగిరిగుట్ట దేవాలయంలో నిర్వహించే సత్యనారాయణస్వామి వ్రతం టికెట్ ధరను పెంచుతూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటివరకు యాదాద్రిలో వ్రతం టికెట్ ధర రూ. 800గా ఉండేది. అయితే తాజాగా దాన్ని రూ. 1000కి పెంచుతూ యాదాద్రి దేవస్థానం ఈవో వెంకట్‌రావు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇక సత్యనారాయణ స్వామి వ్రతం విషయానికి వస్తే.. అన్నవరం తర్వాత ఎక్కువగా యాదగిరిగుట్టలోనే వ్రతాలు జరుగుతుంటాయి. ఇప్పుడీ టికెట్ రేటు పెంచడం భక్తులకు బ్యాడ్‌న్యూస్ వంటిదే అని చెప్పవచ్చు.అయితే ఇప్పటివరకు ఉన్న టికెట్‌పై అనగా రూ.800 చెల్లించి వ్రతం టికెట్ తీసుకుంటే.. భక్తులకు పూజా సామగ్రి అందించేవారు. అయితే ఇప్పుడు దేవస్థానం వ్రతం టికెట్ ధరను 1000 రూపాయలకి పెంచించి. ఇకపై ఈ టికెట్ మీద భక్తులకు పూజ, ఇతర సామగ్రితో పాటుగా స్వామివారి శేష వస్త్రాలు అలానే సత్యనారాయణస్వామి విగ్రహ ప్రతిమ కూడా ఇవ్వనున్నారు. పెరిగిన టికెట్ ధరలు శు క్రవారం నుంచే అమల్లోకి వస్తాయి.ఇదే సమయంలో యాదాద్రి దేవస్థానం మరో కీలక నిర్ణయం తీసుకుంది. భక్తులకు అందించే ఉచిత ప్రసాదాన్ని100 కిలోల నుంచి 300 కిలోలకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. జూన్ 14 నుంచే ఉచిత ప్రసాదం ట్రయల్ ప్రారంభించుంది. దీనిలో భాగంగా ముందుగా జూన్ 14 నుంచి నెల చివర వరకు అనగా 30వ తేదీ వరకు ప్రతి రోజు భక్తులకు 300ల కేజీల లడ్డూ, 300ల కిలోల పులిహోర ఉచితంగా పంపిణీ చేస్తారు. ఆ తర్వాత అనగా జులై 1వ తేదీ నుంచి ప్రసాద పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో నిర్వహిస్తామని ఆలయ ఈవో వెంకట్రావు తెలిపారు.

## నర్సన్నకు కోట్ల రూపాయల ఆదాయం..

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామికి హుండీ ద్వారా భారీ ఆదాయం సమకూరింది. అధికారులు గత 44 రోజులకు సంబంధించిన హుండీ ఆదాయాన్ని గురువారం లెక్కించారు. హుండీ ద్వారా మొత్తం రూ. 4,47,66,560 వచ్చిందన్నారు. దీంతో పాటు నర్స న్నకు భక్తులు 115 గ్రాముల బంగారం, 6.050 కిలో వెండి కానుకగా సమర్పించినట్లు ఈవో వెంకట్ రావు తెలిపారు. అలానే విదేశీ కరెన్సీ కూడా వచ్చిందన్నారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# అడవిలో సింహాన్ని చూసి గుక్కపట్టి ఏడుస్తున్న నెటిజన్లు.. ఇంతకీ ఏం జరిగిందంటే?



న్యూఢిల్లీ : గుజరాత్‌లోని గిర్ అడవిలో జరిగిన విషాదకర సంఘటనలో ఎంతో ప్రసిద్ధమైన సింహాల జంట 'జై-వీరూ'లో ఒకటైన వీరూ ఈ నెల జూన్ 10న మరణించింది. బాలీవుడ్ క్లాసిక్ 'షోలే'లోని పాత్రల పేర్లు పెట్టబడిన ఈ ఐకానిక్ సింహాల జంట ఎనిమిదేళ్లకుపైగా గిర్ అడవిలోనే జీవిస్తున్నాయి. గిర్ ఈస్ట్ డివిజన్‌లోని తులసిష్యం రేంజ్‌లో తరచూ కలిసి కనిపించేది ఈ సింహాల జంట. అయితే.. తాజాగా ఆ జంటలో ఒకటైన వీరూ అనే సింహం మరణించింది. వీరూకు దాదాపు పదేళ్ల వయస్సు ఉంటుంది. పైగా ఆ సింహం ఇటీవల అనారోగ్యం బారిన పడినట్లు తెలుస్తోంది. తీవ్ర అస్వస్థతకు గురవడంతో వీరూ కుంటుతూ కనిపించడంతో అటవీ శాఖ చికిత్స కోసం జసధర్ జంతు సంరక్షణ కేంద్రానికి తరలించింది. జంతు వైద్య నిపుణులు వీరూని కాపాడే ప్రయత్నాలు ఎంతగా చేసినప్పటికీ లాభం లేకపోయింది. వైద్యానికి వీరూ ఆరోగ్యం మెరుగవకపోవడానికి బదులు మరింత క్షీణించింది. దీంతో చికిత్స పొందుతూ మృతి చెందింది. పోస్ట్‌మార్టంలో అంతర్గతంగా కడుపులో వాపు ఉన్నట్లు తేలింది. అది ముదిరిపోవడం వల్లే వీరూ మరణించినట్లు వైద్యులు వెల్లడించారు. కాగా, సింహాల జంట వన్యప్రాణుల ప్రేమికులకు మాత్రమే కాకుండా అటవీ సిబ్బంది, పర్యాటకులను కూడా ఎంతగానో ఆకర్షించేవి. తరచుగా జై-వీరూ కలిసి నడుస్తూ, పక్కపక్కనే విశ్రాంతి తీసుకుంటూ చూపరులను ఆకట్టుకునేవి. అయితే.. తాజాగా అనారోగ్యం బారిన పడి వీరూ మరణించడంతో ఇప్పుడు జై అడవిలో ఒంటరిగా ఉండాల్సిన పరిస్థితి వచ్చింది. జై తన చిరకాల సహచరుడిని కోల్పోయిన తర్వాత సదరు సింహం ఆరోగ్య పరిస్థితిపై అటవీ అధికారులు ప్రత్యేక దృష్టి నిలిపారు. ఈ సింహాల జంట గురించి తెలిసినవారంతా సోషల్ మీడియాలో ఫోటోలు షేర్ చేస్తూ విచారాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# యుద్ధ హెలికాప్టర్‌లో సాంకేతిక లోపం.. పఠాన్‌కోట్‌లో ఎమర్జెన్సీ ల్యాండింగ్



న్యూఢిల్లీ : భారత వాయుసేనకు చెందిన ఓ హెలికాప్టర్‌లో సాంకేతిక సమస్య తలెత్తింది. ఈ క్రమంలో భారత వైమానిక దళానికి చెందిన ఎం17 అపాచీ హెలికాప్టర్ శుక్రవారం పఠాన్‌కోట్‌లోని నంగల్‌పూర్ ప్రాంతంలో అత్యవసర ల్యాండింగ్ చేసింది. సాంకేతిక లోపం కారణంగా హెలికాప్టర్ జాగ్రత్తగా ల్యాండ్ అయింది. ఎటువంటి నష్టం జరిగినట్లు నివేదించబడలేదు. అపాచీ హెలికాప్టర్ పఠాన్‌కోట్ ఎయిర్‌బేస్ నుండి బయలుదేరింది. స్థానిక పోలీసులు ఒక ప్రకటనలో ఇలా అన్నారు, 'పఠాన్‌కోట్ వైమానిక దళ స్టేషన్ నుండి బయలుదేరిన హెలికాప్టర్ సాంకేతిక సమస్యల తర్వాత ఒక బహిరంగ మైదానంలో జాగ్రత్తగా దిగాల్సి వచ్చింది. హెలికాప్టర్ దిగడం చూసిన గ్రామస్తులు అక్కడికి చేరుకున్నారు. అయితే భద్రతా సిబ్బంది వెంటనే ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టారు.' అని తెలిపారు. అత్యవసర ల్యాండింగ్ కారణాలపై భారత వైమానిక దళం ఇప్పటివరకు ఎటువంటి అధికారిక ప్రకటన విడుదల చేయలేదు. సంఘటనా స్థలంలో ఉన్న సీనియర్ అధికారులు కార్యాచరణ, భద్రతా ప్రోటోకాల్‌ల నేపథ్యంలో చెప్పడానికి నిరాకరించారు. ప్రజల భద్రతకు లేదా మౌలిక సదుపాయాలకు ఎటువంటి ముప్పు లేదని అధికారులు వెల్లడించారు. అంతకుముందు జూన్ 6న కూడా భారత వైమానిక దళానికి చెందిన ఒక అపాచీ హెలికాప్టర్ ఉత్తరప్రదేశ్‌లోని సహరాన్‌పూర్‌లో అత్యవసర ల్యాండింగ్ చేసింది. కొన్ని గంటల తర్వాత ఎయిర్‌ఫోర్స్ టెక్నీషియన్ సహాయంతో హెలికాప్టర్‌ను సహరాన్ పూర్ ఎయిర్‌బేస్‌కు తిరిగి తీసుకువచ్చారు. అంతకు ముందు భారత వైమానిక దళానికి చెందిన రిమోట్లీ పైలటెడ్ ఎయిర్‌క్రాఫ్ట్(మానవరహిత వైమానిక విమానం) జైసల్మీర్ జిల్లాలోని పిథ్లా గ్రామంలో జూన్ 5న కూలిపోయింది. ఈ ప్రమాదంలో ఏ వ్యక్తికి లేదా ఆస్తికి ఎటువంటి నష్టం జరగలేదని వైమానిక దళం వెల్లడించింది.

అపాచీ హెలికాప్టర్ల ప్రత్యేకతలు ఇవే..

అపాచీ ఇూఎ-64జు భారత వైమానిక దళం శ్రేణిలో అత్యంత ఆధునిక హెలికాప్టర్లలో ఒకటి, ఇది అధునాతన లక్ష్య నిర్ధారణ,నావిగేషన్, ఆయుధ వ్యవస్థలతో కూడి ఉంది. ఈ హెలికాప్టర్ చాలా ఎత్తైన యుద్ధ ప్రాంతాలతో సహా రక్షణాత్మక, దాడి చేసే కార్యకలాపాలలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. అయితే పదేపదే అత్యవసర ల్యాండింగ్‌లు భారత వైమానిక దళానికి చెందిన ఈ హెలికాప్టర్ల విశ్వసనీయతపై ఆందోళనలను పెంచాయి. కానీ రక్షణ విశ్లేషకులు అలాంటి ల్యాండింగ్‌లు ప్రామాణిక భద్రతా ప్రోటోకాల్‌లో భాగం అని, తరచుగా పెద్ద ప్రమాదాలను నివారించడానికి అలా చేస్తారని అంటున్నారు.

# శ్రీవారి భక్తులకు గుడ్ న్యూస్.. ఇకపై తిరుమల తిరుపతిలో ఉచితంగా..



అమరావతి : కలియుగం దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి కొలువైన తిరుమల తిరుపతి క్షేత్రం సాక్షాత్తు వైకుంఠ వాసం అని భక్తుల నమ్మకం. అందుకనే హిందువులు తమ జీవితంలో ఒక్కసారైనా కోర్కెలు తీర్చే కోనేటి రాయుడిని దర్శించుకోవాలని కోరుకుంటారు. తెలుగు రాష్ట్రాల్లో మాత్రమే కాదు దేశ విదేశాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తిరుమల శ్రీవారి దర్శనం కోసం వస్తారు. అయితే శ్రీవారి భక్తులను ప్రైవేట్ వాహనాల ఛార్జీల దోపిడీని అరికట్టడానికి, తిరుమల భక్తుల సౌకర్యార్థం టీటీడీ ఈవో శ్యామలరావు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం

తిరుమలలో భక్తులు ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి ప్రయాణించేందుకు ఇకపై ఆర్టీసీ బస్సుల్లో ఉచితంంగా ప్రయాణం చేసే వీలుని కల్పించనున్నామని చెప్పారు. గత కొంత కాలంగా భక్తుల నుంచి ప్రైవేట్ వాహనదారులు అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారని అనేక ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయని.. ఈ దోపిడీని అరికట్టేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు. ఈ చర్యల వలన రవాణా సౌకర్యాలను మెరుగుపరచడం, ప్రైవేట్ రవాణా నిర్వాహకులు అధిక ఛార్జీలను అరికట్టవచ్చునని భావిస్తున్నామని చెప్పారు.

150 బస్సులు అందుబాటులోకి

తిరుపతి -తిరుమల మధ్య తిరిగే బస్సులతో పాటు.. తిరుమలలోని ఇతర ముఖ్య ప్రాంతాలకు వెళ్లాలనుకునే భక్తులకు ఈ ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించనున్నామని చెప్పారు. ఇప్పటికే ఈ విషయంపై ఆర్టీసీ అధికారులతో మాట్లాడినట్లు.. ఈ సేవలను ఉచితంగా అందించడానికి ఆర్టీసీ అధికారులు ఓకే చెప్పారని తెలిపారు. ఈ సేవల్లో భాగంగా మొదటి దశలో దాదాపు 150 బస్సులు అందుబాటులోకి వస్తాయి అన్నారు. టిటిడి ఇప్పటికే ఉచిత సేవలను అందించే పరిమిత సంఖ్యలో ఎలక్ట్రిక్ బస్సులను నడుపుతోంది. ఎపిఎస్ఆర్‌టిసి బస్సులను చేర్చడం వల్ల ప్రైవేట్ టాక్సీలపై ఆధారపడటం గణనీయంగా తగ్గుతుందని భావిస్తున్నారు.

# హనీమూన్ మర్డర్ కేసులో మరో ట్విస్ట్.. మంగళసూత్రం క్లూ లాగిన పోలీసులు! దెబ్బకు కేసు సాల్వ్



షిల్లాంగ్ : మేఘాలయ హనీమూన్ మర్డర్ కేసు దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. పెళ్లి పేరిట స్వయానా సొంత భార్య.. తన భర్తను కిరాతకంగా హత్య చేయించడం విస్తుగొలిపేలా ఉంది. అయితే ఈ కేసులో తాజాగా మరో కీలక విషయం వెలుగులోరి వచ్చింది. హనీమూన్ కోసం మేఘాలయకు వెళ్లిన రాజా రఘువంశీ (29), సోనమ్ (25) జంట అనూహ్య రీతిలో అదృశ్యమయ్యారు. ఆ తర్వాత కొన్నాళ్లకు రాజా రఘువంశీ డెడ్‌బాడీ అనుమానాస్పద స్థితిలో దొరకడం, సోనమ్ కనిపించకపోవడంతో పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు ప్రారంభించారు. ఈ కేసులో నిందితులు అన్నీ పక్కాగా ప్లాన్ చేశారు. కానీ దర్యాప్తులో భాగంగా పోలీసులు ఈ జంట స్టే చేసిన హోటల్‌కి వెళ్లడంతో అక్కడ దొరికిన క్లూ అన్ని అనుమానాలకు సమాధానంగా మారింది. అదేంటంటే..ఈ జంట బసచేసిన హోటల్ గదిలో ఒక సూట్‌కేసులో మంగళసూత్రం, ఉంగరం లభించాయి. కొత్తగా పెళ్లైన సోనమ్ హనీమూన్ సమయంలో మంగళసూత్రం గదిలో వదిలి వెళ్లడం పోలీసుల బుర్రకు పనిచెప్పినట్లైంది. ఆ మంగళసూత్రమే ఆ తర్వాత దర్యాప్తులో నిందితురాలిని పట్టించాయని పోలీసులు తెలిపారు. ఈ కోణంలోనే దర్యాప్తును ముమ్మరం చేశామని, అప్పుడే అసలు నిందితురాలు సోనమ్‌గా తేలిందని పోలీసులు తెలిపారు. అనంతరం నిందితులను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టగా నేరాన్ని అంగీకరించారని వెల్లడించారు. ముగ్గురు కాంట్రాక్ట్ కిల్లర్లతో భర్తను హత్య చేయించినట్లు నిందితురాలు పోలీసుల ఎదుట అంగీకరించింది. మరో నిందితుడు ఇండోర్ నివాసి అయిన రాజ్ కుష్వాహా అని, అతడు సోనమ్ ప్రేమికుడని తేలింది. నిందితులు విచారణలో నేరాన్ని అంగీకరించినట్లు ఓ పోలీసు అధికారి తెలిపారు. మరోవైపు మే 23న మరో హోమ్‌స్టేలో కాపుగాచి కాంట్రాక్ట్ కిల్లర్లు ఉన్నారు. దీంతో సోనమ్ ఫోటోలు తీసుకునే నెపంతో రాజాను హోమ్ స్టే నుంచి బయటకు తీసుకొచ్చింది. అక్కడ ఆమె ఫోటోలు తీస్తున్నట్లు నటిస్తూ దూరంగా నిలబడి ఉంది. ఇంతలో కాంట్రాక్ట్ కిల్లర్‌లు వెనుక నుంచి రాజా రఘువంశీని అంతమొందించారని పోలీసు అధికారి మారక్ కేసు వివరాలను మీడియాకు తెలిపారు. హంతకులు రెండు స్కూటీలను వినియోగించగా.. ఘటన అనం తరం సోనమ్ ఒక నిందితుడి స్కూటీపై పరారైంది. మిగిలిన ఇద్దరు నిందితులు మరో స్కూటీలో వెళ్లిపోయినట్లు తెలిపారు.

# వైసీపీ నిరసనలు.. అనంతపురంలో టెన్షన్.. టెన్షన్..!



అనంతపురం : అత్యాచార ఘటనలపై అనంతపురంలో వైసీపీ నేతల నిరసనలకు దిగారు. అయితే వారిని పోలీసుల అడ్డగించడంతో ఉమ్మడి అనంతపురం జిల్లాలో టెన్షన్ వాతావరణం నెలకొంది. ఇటీవల జరిగిన కొన్ని ఘటనలపై ప్రభుత్వాన్ని వైసీపీ నేతలు నిలదీస్తున్నారు. ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నారు. మరోవైపు మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ సైతం అనంతపురంలో పర్యటించారు. అనంతపురం శివారు కూడేరులో ఇంటర్ విద్యార్థిని తన్మయి హత్య కేసు.. రామగిరిలో మైనర్ బాలికపై రెండు సంవత్సరాల పాటు 14 మంది అత్యాచారం కేసు.. రాష్ట్రంలో సంచలనంగా మారాయి. ఇంటర్ విద్యార్థిని తన్మయి హత్య కేసులో నిర్లక్ష్యం వ్యవహరించిన అనంతపురం సీఐ రాజేంద్రనాథ్ యాదవ్‌ను ప్రభుత్వం సస్పెండ్ చేసింది. మైనర్ బాలిక కేసులో 13 మందిని అరెస్ట్ చేశారు పోలీసులు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో జరిగిన ఈ రెండు సంఘటనలను ఏపీ మహిళా కమిషన్ సుమోటోగా తీసుకుంది. నిందితులను కఠినంగా శిక్షించాలని పోలీసులను ఆదేశించింది. స్వయంగా మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ రాయపాటి శైలజ అనంతపురంలో పర్యటించి.. అత్యాచారానికి గురైన మైనర్ బాలికను పరామర్శించారు. అదేవిధంగా హత్యకు గురైన ఇంటర్ విద్యార్థిని తన్మయి తల్లదండ్రులను కూడా పరామర్శించారు. మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ అనంతపురంలో పర్యటిస్తుండగానే.. వైసీపీ నాయ కులు చలో పేరూరుకు పిలుపునిచ్చారు. మైనర్ బాలికపై అత్యా చారాన్ని ఖండిస్తూ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చేం దుకు వెళుతున్న వైసీపీ నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్.. మాజీ మంత్రి మేరుగ నాగర్జున.. మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిని పోలీసులు అడ్డుకున్నారు. ప్రభుత్వ వైఫల్యాలపై ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నారని ఆరోపించారు ప్రకాష్ రెడ్డి. పోలీసులు అడ్డుకోవడంతో రోడ్డుపై కూర్చుని మాజీ మంత్రి ఉషశ్రీ నిరసన తెలిపారు.

# 1206 విజయ్ రూపానీ లక్కీ నంబర్ - కానీ అదే రోజున ఆయన దుర్మరణం




అహ్మదాబాద్ : విమాన ప్రమాదంలో గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ కూడా ప్రాణాలు కోల్పోయారు. ఐతే.. ఈ సందర్భంగా.. ఆయన అదృష్ట సంఖ్యపై చర్చ జరుగుతోంది. ఎందుకంటే.. ఆయన 1206 అనే సంఖ్యను తన లక్కీ నంబర్‌గా భావించేవారు. విజయ్ రూపానికి సంబంధించిన అన్ని వాహనాల నంబర్ కూడా 12/06 అని ఉంటుంది. కానీ అదే నంబర్ వచ్చే రోజున ఆయన చనిపోయారు. నిన్న జూన్ 12. అంటే.. 1206 వస్తుంది. దీంతో మాజీ సీఎం అదృష్ట సంఖ్య.. దురదృష్టంగా మారిందంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. అహ్మదాబాద్‌లో ప్రమాదానికి గురైన విమానంలో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ ఉన్నారన్న వార్త ఆయన కుటుంబ సభ్యులను కలిచివేస్తోంది. ఆగస్ట్ 22 , 1956లో అప్పటి బర్మా రాజధాని రంగూన్‌లో జన్మించారు విజయ్ రూపానీ. అయితే బర్మాలో రాజకీయ సంక్షోభం కారణంగా ఆయన కుటుంబం 1960లో భారత్‌కు వలస వచ్చింది. గుజరాత్ లోని రాజ్‌కోట్‌లో స్థిరపడింది. ఎమర్జెన్సీ సమయంలో 11 నెలల పాటు జైల్లో ఉన్నారు. 1987లో రాజ్‌కోట్‌లో కార్పొరేటర్‌గా ఎన్నికయ్యారు. 1996-1997 మధ్య రాజ్‌కోట్ మేయర్‌గా పనిచేశారు. 2006 నుంచి 2012 వరకు రాజ్యసభ ఎంపీగా ఉన్నారు. 2014లో తొలిసారి రాజ్‌కోట్ నుంచి అసెంబ్లీకి ఎన్నికయ్యారు. ఆయన ఆనందీబెన్ పటేల్ కేబినెట్‌లో మంత్రిగా పనిచేశారు. రవాణాశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. 2016లో గుజరాత్ బీజేపీ అధ్యక్ష పదవిని చేపట్టారు. 2016లో సీఎం పగ్గాలు చేపట్టారు విజయ్ రూపానీ. 2021 వరకు ఆయన సీఎం పదవిలో ఉన్నారు. 2021లో సీఎం పదవికి రాజీనామా చేశారు. ఆయన స్థానంలో భూపేంద్ర పటేల్ సీఎం పదవిని చేపట్టారు. ఆయన సతీమణి అంజలి కూడా బీజేపీ మహిళా మోర్చాలో కీలక నేతగా ఉన్నారు. విజయ్ రూపానీ మృతిని గుజరాత్ ప్రభుత్వం ధృవీకరించింది. లండన్‌లో ఉన్న కూతురు , భార్యను కలిసేందుకు ఆయన లండన్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్టు అధికారులు వెల్లడించారు. విమాన ప్రమాదంలో గతంలో ఏపీ సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చనిపోయారు. అరుణాచల్ సీఎం ఖందూ కూడా విమాన ప్రమాదంలోనే కన్నుమూశారు. గుజరాత్ మాజీ సీఎం బల్వంత్‌రాయ్ మెహతా కూడా 1965లో విమాన ప్రమాదం లోనే చనిపోయారు.

# Trump takes aim at Ivy League

In a controversial campaign, President Donald Trump has launched an aggressive offensive against America's most prestigious universities, particularly Ivy League institutions, through funding cuts, policy investigations, and harsh rhetoricUS President Donald Trump has targeted top US universities during his second term. He has been waging a war on Ivy League universities for the past few weeks. He has particularly targeted institutions such as Harvard, Yale, Princeton, Columbia, Cornell, Brown, Dartmouth, and the University of Pennsylvania.This move has shocked the American higher education system. Academia now faces a significant challenge fighting against the administration. Trump's attacks also have a political dimension. They are viewed as a conservative strategy to reduce the influence of liberalism in higher education. They could be aimed at eroding the Democratic Party's traditional support base.The affected universities, which include those with funding cuts, are located in areas where the Democrats received strong support. Many of these institutions are now facing funding cuts and grant restrictions, which have significantly impacted their research and educational programmes. Conservatives have often complained about a bias in these institutions. Some view that these are part of the Trump administration's effort to reshape higher education.One speculation is that Trump harbours resentment towards Ivy League schools for not granting him an honorary degree or inviting him to speak at graduation, despite his graduation from the Wharton School. Most recent American presidents have graduated from Ivy League universities, including Trump, who attended the Wharton School of the University of Pennsylvania.In the first few months of 2024, the Trump administration has moved aggressively to strip federal funding from prominent colleges and universities. On March 10, the administration took action against Harvard, Columbia, NYU, and 60 other institutions. It also started investigations into possible violations of the Civil Rights Act due to incidents of antisemitic harassment. More than $10 billion in research grants have been cut.Immigration and Customs Enforce ment has apprehended student activists. International students are not eligible for admission to Harvard, which also risks losing its tax exemption status.Trump has also banned international students from attending Harvard.Harvard risks losing its tax-exempt status. These actions have raised tensions among Ivy League universities. Many universities initially chose to adhere to Trump's policies. They have agreed to enhance on-campus security and also allow oversight in some specific departments. Columbia has been warned that failing to address antisemitic harassment incidents adequately could jeopardise its accreditation. Princeton University and the University of Pennsylvania have also suspended hundreds of millions in research grants. The Department of Education is investigating ten universities for alleged antisemitism and has warned others that similar inquiries may occur. Furthermore, it is examining 52 universities for illegal race-based projects.Trump has introduced new guidelines aimed at limiting international student admissions, including a cap on visas, and he has publicly criticised Harvard, stating, "Harvard needs to behave itself."The confrontation marked a dramatic battle between Harvard, America's oldest and wealthiest University, and the president, Donald Trump. "Everyone knows that Harvard has lost its way," Trump posted in X. "Harvard is a JOKE, teaches Hate and Stupidity, and should no longer receive Federal Funds."Harvard is hard hit both financially and otherwise. They include funding cuts and agreeing to follow new federal oversight rules, including scrutiny of curricula, admissions, and research priorities. Taking legal action, Harvard has initiated court proceedings and received temporary relief when a federal judge suspended the policy that restricted international students from obtaining visas.As to the reason for Trump targeting the Ivy League institutions, the administration has offered various explanations. Some believe that during the 2024 Presidential campaign, Trump pledged to cut funding and accreditation for colleges that propagate "antisemitic propaganda."After he returned to the White House in 2024, Trump launched a campaign targeting Ivy League schools. The White House says this campaign was prompted by concerns that these schools are not doing enough to deal with antisemitism on their campuses.This concern has grown due to the anti-Israel protests at US universities since the Gaza conflict escalated. It is unclear how long the Trump versus Academia confrontation will continue. It all depends on how long the affected institutions can withstand the pressure. Will it fight back or comply with the White House? Even if the targeted universities refuse to change their policies soon, some will start changing on their own. For example, Michigan, Ohio State, and the University of California have already made changes, and more to follow.International students hoping to join these elite institutions now face uncertainty and must consider alternatives in other countries. They contribute vast amounts of dollars mainly to the US economy. Some are considering universities in other countries as alternatives. It is said that it takes years to build an institution but only moments to tear one down. The conflict is escalating, and the affected universities may pursue more legal avenues. If it continues, American universities may lose talent, even as the Trump administration doubles down on its actions.

# Redefining the Capital: Modi Govt drives massive infra push across Delhi

From Dehradun Expressway to Meerut Expressway and Central Vista to Bharat Mandapam — PM Modi executed projects worth approximately 1.50 lakh Crore in the national capital during his 11 years of tenure in the centre since May 26, 2014. Besides spending Rs 53,000 crore on Delhi Metro projects, the central Government says around Rs 68,000 crore has been directly spent on Delhi's development in the last decade. Furthermore, Detailed Project Reports (DPR) have been prepared for new infrastructure worth Rs 24,000 crore in the pipeline. A major portion of the spending, nearly Rs 41,000 crore, has gone into road infrastructure, while Rs 15,000 crore was allocated to railway-related projects. Another Rs 12,000 crore has been invested in airport-related infrastructure and surrounding connectivity. Projects like the Delhi-Merut Expressway, the Pragati Maidan tunnel, Dwarka Expressway, Urban Extension Road, and the Central Vista redevelopment have been some of the most visible changes that citizens can witness across the city.Among the biggest completed projects is the Delhi-Meerut Expressway, which has cut down travel time to Meerut to just 45 minutes. This road has significantly improved the daily commute for residents in NCR towns. It is also part of a larger effort to expand high-speed corridors across India. The Government is also building the Delhi-Mumbai Expressway, aiming to reduce the travel time between the two cities to about 12 hours. The Eastern and Western Peripheral Expressways, which had been stalled for years due to issues between state Governments, were completed during this period. These bypass highways were planned to divert heavy vehicular traffic away from Delhi. With an estimated 50,000 trucks that previously passed through the capital every day now using these routes, traffic congestion and air pollution in the city have seen some relief.In addition to major expressways, the Urban Extension Road-II, built at a cost of over Rs 7,700 crore, has created an alternative route connecting north and west Delhi to the airport and south Delhi. The road is expected to ease pressure on congested internal roads, especially for commuters from Haryana, Punjab, and Jammu and Kashmir who often face bottlenecks entering Delhi. While this road was originally the Delhi Government's responsibility, it was taken over by the National Highways Authority of India, with full support from the Centre. One of the key projects in central Delhi is the redevelopment of Central Vista, a project that has stirred both political and public debate. It includes the new Parliament building, which was completed in under four years. The Kartavya Path, formerly known as Rajpath, has also been redesigned under this project. Earlier plagued by traffic and poor pedestrian access, the area now features better walkways, underground passages, and landscaping. The wider Central Vista plan includes the upcoming Central Secretariat complex, where several Government ministries will be housed under one roof. Another key transport intervention has been the Pragati Maidan Integrated Transit Corridor. Built to address traffic congestion during major events at the Pragati Maidan exhibition grounds, the corridor includes a tunnel that provides signal-free movement between Mandi House and east Delhi. This project has led to a significant reduction i n jams at ITO and on Mathura Road. It also includes parking facilities for thousands of vehicles and several underground U-turns to manage traffic flow.Near the airport, two major convention centres have been established — Bharat Mandapam and Yashobhoomi. Bharat Mandapam, located at Pragati



Maidan, hosted the G20 summit and now serves as a venue for large national and international conferences.Its construction also transformed the surrounding infrastructure, including roads and metro access. Yashobhoomi, built over 221 acres with an investment of around Rs 25,000 crores, is among the largest convention centres in Asia and can host up to 20,000 people at once. It is well-connected by metro and roads such as the Dwarka Expressway and UER-II. Efforts have also been made to boost rail-based regional connectivity. The first phase of the Delhi-Merut Regional Rapid Transit System, or RRTS, branded as Namo Bharat, is now operational between Delhi and a part of Meerut. When complete, the corridor will drastically reduce commute time between the two cities. Similar corridors have been proposed from Delhi to Panipat and Delhi to Alwar. These high-speed transit lines aim to bring surrounding towns into the fold of daily commuting zones, reducing the dependence on road travel and offering an alternative to private vehicles.Several projects have focused on improving the internal infrastructure of the city. The flyover at Dhaula Kuan, for instance, was finally constructed after years of delay caused by land availability issues. The flyover eased movement between west Delhi and the airport. Another area of focus has been urban housing and the regularisation of settlements. Under the PM-UDAY scheme, efforts have been made to provide ownership rights to residents of over 1,700 unauthorised colonies. Around 29,000 houses have been sanctioned under the Pradhan Mantri Awas Yojana (Urban), and 3,000 flats for economically weaker sections were built with a total outlay of around Rs 354 crore.New public infrastructure has also included educational and cultural facilities such as the Veer Savarkar College at Delhi University, the Prime Minister's Museum, the Police Memorial, and the National War Memorial. Oxygen parks and green zones have also been developed in several parts of the city, intended as both environmental measures and public recreation spaces. In public transport, Delhi received support from the Centre for expanding its fleet of electric buses under the FAME scheme. The central Government funded a substantial portion of the cost of these non-polluting buses. Several projects are currently in the pipeline. Detailed Project Reports have been prepared for new infrastructure worth Rs 24,000 crores, spanning over 120 kilometres. Among these are a 7-kilometre tunnel from Shiv Murti to Nelson Mandela Road, an elevated road connecting INA to the airport with possible extensions to Gurugram and Faridabad, and further extensions of UER-II to connect Alipur, Tronica City, and the Delhi-Dehradun route. A feasibility study is also being conducted for a tunnel connecting Sarai Kale Khan to IGI Airport, which could transform airport access for south and east Delhi residents. From new highways and tunnels to convention centres and transit corridors, the national capital has seen rapid transformation — one that is reshaping how the city moves, works, and presents itself to the world.

# Trump Card Is Live In The USA!




One of the most audacious decisions taken by the President of United States Donald Trump is the introduction of the Trump card. This card is like a replacement to the green card facility, and it can be bought for $5 million. The holder of this card will be given permanent residency in the United States and it officially got underway today June 12.U.S. President Donald Trump has launched a new immigration program called the “Trump Card” or “Gold Card.” This program is designed to attract wealthy individuals from around the world by offering them a chance to live permanently in the United States. To qualify, applicants must invest $5 million in the U.S. economy. In return, they will receive a fast-track to U.S. permanent residency and eventually citizenship.The official website for the program, TrumpCard.gov, was launched on June 12, 2025. Interested individuals can join the waiting list by filling out a simple form with their name, location, email, and whether they are applying as an individual or a company.Trump described this new visa as a premium version of the traditional green card. U.S. Commerce Secretary Howard Lutnick said the plan will help boost the U.S. economy, reduce national debt, and modernize immigration policies by focusing on wealth and investment rather than asylum or job-based routes.However, some people criticized the website for its poor design and lack of clarity. There is still confusion about how this program fits with existing U.S. immigration laws, such as the EB-5 investor visa. Still, the Trump Card offers a new option for rich investors wanting to live in America.

# Major Mass Shooting Averted In USA



It is known that the United States is in famous for the mass shooting incident that happened in the country very often. But this alarming trend has thankfully slowed down after the onset of the Donald Trump administration in the United States of America.Now the FBI director Kash Patel has revealed that the U.S. Security authorities have successfully detained a member who planned a a mass shooting in the New York City of U.S.Major news… earlier this afternoon, Muhammad Shahzeb Khan, a Pakistani citizen residing in Canada, was extradited to the United States on charges of attempting to provide material support to ISIS and attempting to commit acts of terrorism, Patel stated.In the fall of last year, Khan allegedly planned to travel from Canada to New York and carry out a mass shooting in support of ISIS at a Jewish Center in Brooklyn. Khan allegedly planned his attack to occur on October 7, 2024 — the one year anniversary of the Hamas terrorist attack in Israel.Thankfully, the great work of FBI teams and our partners exposed those plans and shut them down — and Khan was arrested by Canadian authorities on September 4, 2024.He has now arrived in the U.S. and will face American justice. This case is a reminder of the constant threat of terrorism facing every corner of the world — as well as the disturbing rise in threats against our Jewish communities. Your FBI will continue to be on guard and work around the clock to counter them, the statement further added.

# Deadliest Air Tragedies in Indian Aviation History

India has seen several tragic aviation accidents over the decades, claiming hundreds of lives and leaving a lasting impact on air safety protocols. The recent Ahmedabad plane crash of 2025, involving Air India’s Dreamliner AI-171, has once again brought the focus back to India’s history of deadly air disasters.On June 12, 2025, the Air India flight AI-171, flying from Ahmedabad to London, crashed just five minutes after takeoff near Meghani Nagar, Gujarat. The aircraft had 230 passengers and 12 crew members onboard. Initial reports suggest the plane collided with a residential area, making it one of the most horrifying recent incidents. While the exact number of casualties is yet to be confirmed, it may go down as one of the most tragic aviation disasters in the country.Let us take a look at some of the worst air accidents in India’s history.

1. Charkhi Dadri Mid-Air Collision (1996)

This remains the deadliest aviation disaster in India and one of the worst in the world. A Saudi Arabian Boeing 747 collided mid-air with a Kazakhstan Airlines flight over Haryana. A total of 349 people lost their lives due to communication failure and altitude mismanagement by the Kazakh crew.



2. Air India Flight 855 Crash – Mumbai (1978)

On January 1, 1978, a Boeing 747 heading to Dubai crashed into the Arabian Sea shortly after takeoff from Mumbai. All 213 onboard died. The investigation revealed the pilot likely became disoriented due to instrument failure, leading to loss of control.

3. Indian Airlines Flight 113 – Ahmedabad (1988)

On October 19, 1988, a flight from Mumbai to Ahmedabad crashed during final approach due to poor visibility and pilot error. Out of 135 onboard, 133 people perished.

4. Indian Airlines Flight 171 – Mumbai (1976)

On October 12, 1976, the aircraft attempted an emergency landing after an engine malfunction. Unfortun ately, it crashed at Mumbai airport, killing all 95 passengers.

5. Air India Flight 182 Kanishka Bombing (1985)

A terror attack took down this flight en route from Montreal to India. The aircraft exploded mid-air over the Atlantic due to a bomb planted by extremists, killing 329 passengers and crew members.

6. Mangalore Air Crash (2010)

On May 22, 2010, Air India Express Flight 812 overshot the runway while landing at Mangalore airport. The Boeing 737 burst into flames, killing 158 of the 166 passengers.

7. Kozhikode Air Crash (2020)

Another Air India Express flight from Dubai crashed during landing at Calicut airport amid heavy rainfall on August 7, 2020. The plane broke apart after skidding off the runway, causing 19 fatalities.

# Ahmedabad Plane Crash: All 242 Onboard Dead?

In a heart-wrenching incident, an Air India flight carrying 242 people including passengers and crew crashed shortly after takeoff from Ahmedabad airport on Thursday, June 12, 2025. The aircraft, a Boeing 787 Dreamliner was headed to London Gatwick when tragedy struck.According to early reports, the flight took off from Ahmedabad at around 1:39 PM and soon after, the pilots issued a MAYDAY distress call. Moments later, the plane went down near the Meghaninagar area close to the BJ Medical College hostel causing widespread damage and panic on the ground. Emergency services rushed to the site but unfortunately all 242 people onboard are reported to be dead making it one of the deadliest air disasters in India’s recent history.The Aircraft Accident Investigation Bureau (AAIB) has confirmed that a detailed investigation is being launched to find the cause of the crash. A team including the Director General and senior officials of AAIB is en route to Ahmedabad.Among the passengers, 169 were Indian nationals, while the rest included British, Canadian and Portuguese citizens. The devastating crash also affected many students in the hostel mess area during lunch hours leaving several injured.



# "There Were Bodies All Around Me": Air India Crash Survivor Vishwash Kumar

Vishwash Kumar Ramesh, a British national of Indian origin miraculously survived the Air India plane crash in Ahmedabad on Thursday, June 13, 2025. The incident happened just 30 seconds after the flight, a London-bound Boeing 787-8 took off with 242 people on board including passengers and crew.Vishwash was in seat 11A and was traveling back to the UK after visiting his family in India. His brother, Ajay Kumar Ramesh, was also on the flight but was sitting in a different row. Currently, Vishwash is worried and looking for him in the hospital.“Thirty seconds after take-off, there was a loud noise and then the plane crashed. It all happened so quickly,” Vishwash said while resting in his hospital bed. “When I got up, there were bodies all around me. I was scared. I stood up and ran. There were pieces of the plane all around me. Someone grabbed me, put me in an ambulance, and brought me here.”Vishwash, 40, has been living in London for nearly 20 years with his wife and child. His brother, Ajay, had accompanied him on the trip to India, but is currently missing. “We visited Diu together. He was traveling with me, and I can’t find him anymore. Please help me find him,” Vishwash said.The Air India flight was carrying 169 Indian passengers, 53 British, 7 Portuguese, and 1 Canadian citizen. Among the victims were former Gujarat Chief Minister Vijay Rupani and several families, children, and tourists.












# ఆ ఐదుగురు ఔట్.. రాజస్థాన్ రాయల్స్ వదిలేసే ఆటగాళ్ల జాబితా ఇదే!



ఐపీఎల్ 2025 సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ తీవ్రంగా నిరాశపరిచింది. భారీ అంచనాలతో బరిలోకి దిగిన రాజస్థాన్ రాయల్స్ కనీసం ప్లే ఆఫ్స్ చేరకుండానే ఇంటిదారి పట్టింది. 14 మ్యాచ్‌ల్లో 4 మాత్రమే గెలిచి పాయింట్స్ టేబుల్‌లో 9వ స్థానంలో నిలిచింది. సునాయసంగా గెలవాల్సిన మ్యాచ్‌ల్లో ఓటమి పాలవ్వడం.. కెప్టెన్ సంజూ శాంసన్ ఫిట్‌నెస్ సమస్యలను ఎదుర్కోవడంతో పాటు షిమ్రాన్ హెట్‌మైర్, జోఫ్రా ఆర్చర్, తీక్షణ వంటి ఆటగాళ్లు తేలిపోవడం రాజస్థాన్ రాయల్స్ పతనాన్ని శాసించింది. ఈ క్రమంలోనే అప్‌కమింగ్ సీజన్‌కు ముందు రాజస్థాన్ తమ జట్టులో కీలక మార్పులు చేసే అవకాశం ఉంది. ఐపీఎల్ 2026 మినీ వేలానికి ముందు ఓ ఐదుగురి ఆటగాళ్లను వేలంలోకి వదిలేసే అవకాశం ఉంది.

**1. షిమ్రాన్ హెట్‌మైర్**

ఐపీఎల్ 2025 సీజన్ మెగా వేలానికి ముందు షిమ్రాన్ హెట్‌మైర్‌ను రాజస్థాన్ రాయల్స్ రూ. 11 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది. ఐపీఎల్ 2022 సీజన్ నుంచి రాజస్థాన్ రాయల్స్‌కు ఆడుతున్నహెట్‌మైర్ వరుసగా మూడు సీజన్లలో ఫినిషర్‌గా జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. దాంతో అతన్ని భారీ ధరకు రాజస్థాన్ రిటైన్ చేసుకుంది. కానీ అతను మాత్రం ఐపీఎల్ 2025 సీజన్‌లో 14 మ్యాచ్‌ల్లో 21.73 సగటుతో 239 పరుగులే చేశాడు. ఇందులో ఓ హాఫ్ సెంచరీ ఉంది. హెట్‌మైర్ వైఫల్యం కారణంగా గెలవాల్సిన మ్యాచ్‌ల్లో రాజస్థాన్ రాయల్స్ ఓటమిపాలైంది. ఈ క్రమంలోనే అతన్ని వేలంలోకి వదిలేసి మరో ఫినిషర్‌ను రాజస్థాన్ రాయల్స్ తీసుకునే ప్రయత్నం చేయవచ్చు. లేదంటే తక్కువ ధరకు హెట్‌మైర్‌ను తిరిగి కొనుగోలు చేయవచ్చు.

**2. తుషార్ దేశ్‌పాండే**

ఐపీఎల్ 2025 మెగా వేలంలో తుషార్ దేశ్‌పాండేను రాజస్థాన్ రాయల్స్ రూ6.5 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది. చెన్నై సూపర్ కింగ్స్ తరఫున ఐపీఎల్ 2023, 2024 సీజన్లలో సీఎస్‌కే తరఫున తుషార్ దేశ్‌పాండే 21, 17 వికెట్లతో మెరుగైన ప్రదర్శన చేశాడు. దాంతో అతనిపై రాజస్థాన్ కోట్లు కుమ్మరించింది. కానీ ఐపీఎల్ 2025 సీజన్‌లో అతను 10 మ్యాచ్‌లు ఆడి 10.63 ఎకానమీతో 9 వికెట్లు మాత్రమే తీసాడు. ఈ క్రమంలోనే అతన్ని వదిలేసి మరో ప్రతిభావంతమైన భారత్ పేసర్‌ను రాజస్థాన్ రాయల్స్ కొనుగోలు చేసే అవకాశం ఉంది.

**3. మహీష్ తీక్షణ**

శ్రీలంక మిస్టరీ స్పిన్నర్ మహీష్ తీక్షణను రాజస్థాన్ రాయల్స్ రూ 4.4 కోట్లకు కొనుగోలు చేసింది. కానీ అతను మాత్రం 11 మ్యాచ్‌ల్లో 11 వికెట్లు తీసినప్పటికీ ధారళంగా పరుగులిచ్చుకున్నాడు. జట్టుకు అవసరమైన సందర్భాల్లో చేతులెత్తేసాడు. రాజస్థాన్ రాయల్స్ జట్టులో ఇప్పటికే నాణ్యమైన స్పిన్నర్లు ఉన్నారు. అంతేకాకుండా వహీష్ తీక్షణ విదేశీ స్పిన్నర్. ఈ నేపథ్యంలోనే తీక్షణను వదిలేసి భారత స్పిన్నర్‌ను తీసుకునే ప్రయత్నం రాజస్థాన్ రాయల్స్ చేయవచ్చు.

**4. ఫజల్‌హక్ ఫారూఖీ**

అఫ్గనిస్థాన్ లెఫ్టార్మ్ పేసర్ ఫజల్‌హక్ ఫారూఖీని కూడా రాజస్థాన్ రాయల్స్ వదిలేసే అవకాశం ఉంది. రూ.2 కోట్లకు రాజస్థాన్ రాయల్స్ అతన్ని కొనుగోలు చేసింది. కానీ అతను మాత్రం ఐపీఎల్ 2025 సీజన్‌లో ఐదు మ్యాచ్‌లు మాత్రమే ఆడి ఒక్క వికెట్ కూడా తీయలేదు. 12.35 ఎకానమీతో ధారళంగా పరుగులిచ్చుకున్నాడు. అతని స్థానంలో మరో మెరుగైన విదేశీ పేసర్‌ను రాజస్థాన్ రాయల్స్‌ను తీసుకునే ఛాన్స్ ఉంది.

**5. నితీష్ రాణా**

టీమిండియా వెటరన్ బ్యాటర్ నితీష్ రాణాను కూడా రాజస్థాన్ రాయల్స్ వదిలేసే అవకాశం ఉంది. ఐపీఎల్ 2025 మెగా వేలంలో రూ. 4.20 కోట్ల భారీ దరకు నితీష్ రాణాను రాజస్థాన్ రాయల్స్ కొనుగోలు చేసింది. మిడిలార్డర్‌లో కీలకమవుతాడని భావించింది. కానీ అతను నిలకడలేమి ఆటతో జట్టుకు భారంగా మారాడు. 11 మ్యాచ్‌ల్లో 21.70 సగటుతో 217 పరుగులు చేశాడు. ఇందులో 2 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఈ క్రమంలోనే అతన్ని వదిలేసి నిలకడగా రాణించే ఇండియా బ్యాటర్‌ను రాజస్తాన్ రాయల్స్ కొనుగోలు చేసే ఛాన్స్ ఉంది.

# రాజా సాబ్ ఇద్దరు బ్యూటీల మధ్య పోటీ..?



రెబల్ స్టార్ ప్రభాస్ నటించిన రాజా సాబ్ సినిమాలో ఇద్దరు ముద్దుగుమ్మలు హీరోయిన్స్ గా నటిస్తున్నారు. అందులో ఒకరు మాళవిక మోహనన్ కాగా.. మరొకరు నిధి అగర్వాల్. ఈ ఇద్దరు భామలు కూడా ఈ సినిమా మీద చాలా హోప్స్ పెట్టుకున్నారు. మారుతి డైరెక్షన్ లో తెరకెక్కుతున్న రాజా సాబ్ ఈ ఇయర్ డిసెంబర్ రిలీజ్ లాక్ చేసుకుంది. ఐతే ఈ సినిమాలో కథ పరంగా ఇద్దరి హీరోయిన్స్ కి మంచి పాత్రలు పడినట్టు తెలుస్తుంది.మాళవిక ఓ పక్క, నిధి అగర్వాల్ మరోపక్క ఇద్దరు తమ పర్ఫార్మెన్స్ తో అలరిస్తారని తెలుస్తుంది. అంతేకాదు ఇద్దరి హీరోయిన్స్ మధ్య గట్టి పోటీ ఉండేలా ఉందని అంటున్నారు. సినిమాలో బలమైన పాత్రల్లో ఇద్దరు అందగత్తెలు నటిస్తున్నారు. సో తప్పకుండా ఈ పాత్రల్లో తమ బెస్ట్ ఇవ్వాలని ప్రయత్నిస్తారు. మాళవిక తన గ్లామర్ తో పాటు యాక్టింగ్ కి స్కోప్ ఉన్న పాత్ర చేస్తుందట. నిధి కూడా సినిమాలో కీలక రోల్ చేస్తుందని తెలుస్తుంది.ఐతే మారుతి ఈ ఇద్దరు హీరోయిన్స్ ని ఎలా చూపించాడు అన్నది ఆడియన్స్ లో కూడా చర్చ నడుస్తుంది. ఐతే స్టార్ హీరో పాన్ ఇండియా హీరో ఇలాంటి థ్రిల్లర్ సినిమా చేయడం గొప్ప విషయం. తప్పకుండా సినిమాపై ఎన్ని అంచనాలు ఉన్నాయో వాటికి ఏమాత్రం తగ్గకుండా రాజా సాబ్ ఉంటుందని అంటున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న రాజా సాబ్ సినిమాతో మరోసారి ప్రభాస్ బాక్సాఫీస్ స్టామినా ఏంటన్నది ప్రూవ్ చేయాలని చూస్తున్నాడు.ప్రభాస్ రాజా సాబ్ సినిమా అప్డేట్స్ కోసం ఫ్యాన్స్ అంతా కొన్నాళ్లుగా ఒక రేంజ్ లో సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తూ వచ్చారు. ఐతే త్వరలో టీజర్ రాబోతున్న సందర్భంగా రెబల్ ఫ్యాన్స్ అంతా కూడా అలర్ట్ అవుతున్నారు. టీజర్ తోనే సినిమా రేంజ్ ఏంటన్నది చూపించేలా ప్లాన్ చేస్తున్నాడట దర్శకుడు మారుతి. మరి డైరెక్టర్ గా మారుతికి ఇది చాలా పెద్ద ప్రాజెక్ట్ కాబట్టి అతను కూడా ఈ సినిమాపై చాలా ఫోకస్ తో పనిచేస్తున్నాడు. ప్రభాస్ సినిమానే అతని సినిమా రికార్డులు కొల్లగొడుతున్నాయి. కల్కి 2898 ఏడితో నెలకొల్పిన రికార్డులను రాజా సాబ్ తో చెరిపేసి కొత్త రికార్డులు సృష్టించాలని చూస్తున్నాడు రెబల్ స్టార్.

# మృణాల్ కాస్త తగ్గించినట్టు ఉందే..?



సీతారామం సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన మృణాల్ ఠాకూర్ ఆ సినిమాతో ఇక్కడ సూపర్ క్రేజ్ తెచ్చుకుంది. ఆ నెక్స్ట్ నానితో హాయ్ నాన్న తో కూడా సూపర్ హిట్ అందుకుంది. తెలుగు ఎంట్రీ ఇవ్వడం వచ్చీరాగానే రెండు సూపర్ హిట్లు కొట్టడంతో మృణాల్ కి ఇక టాలీవుడ్ లో తిరుగు లేదని అనుకున్నారు. కానీ థర్డ్ మూవీ విజయ్ దేవరకొండ తో చేసిన ది ఫ్యామిలీ స్టార్ పోవడంతోనే అమ్మడికి అవకాశాలు లేకుండా పోయాయి. స్టార్ సినిమాలు పక్కన పెడితే యువ హీరోల సినిమాల్లో కూడా మృణాల్ పేరు వినిపించలేదు.ఐతే ఎలాగోలా అడివి శేష్ డెకాయిట్ ఛాన్స్ పట్టేసింది అమ్మడు. ఆ సినిమాలో ముందు శృతి హాసన్ ని హీరోయిన్ గా తీసుకోగా కొన్ని కారణాల వల్ల ఆమె తప్పుకోవాల్సి వచ్చింది. ఫైనల్ గా మృణాల్ ఆ ఛాన్స్ అందుకుంది. డెకాయిట్ ఒక్కటే తెలుగులో మృణాల్ కి ఉన్న ఆఫర్. ఆ సినిమా డిసెంబర్ కి రిలీజ్ అవుతుంది. ఐతే తెలుగుతో పాటు హిందీలో వచ్చిన సినిమానల్లా చేస్తుంది మృణాల్ ఠాకూర్.రెండు హిట్లు పడగానే తెలుగులో రెమ్యునరేషన్ పరంగా డిమాండ్ చేసిన మృణాల్ ఠాకూర్ ఇప్పుడు అవకాశాలు రావట్లేదని కాస్త పట్టు విడిపులు చేస్తుందని టాక్. ముందు సినిమా కథ నచ్చితే ఆ తర్వాత రెమ్యునరేషన్ అనేస్తుందట. మృణాల్ ఠాకూర్ అంతకుముందు కూడా పారితోషికం విషయంలో మరీ అంత పట్టుబట్టి ఉండదు. కానీ తన డిమాండ్ మేరకు ఇవ్వాలని చెప్పేదట. ఐతే ప్రస్తుతం తెలుగులో కెరీర్ స్ట్రాంగ్ చేసుకోవాల్సిన పరిస్థితి కాబట్టి అమ్మడు రెమ్యునరేషన్ గురించి పెద్దగా పట్టించుకోవట్లేదని తెలుస్తుంది.మృణాల్ ఠాకూర్ డెకాయిట్ రిలీజ్ అయ్యే సరికి మరో ఛాన్స్ అందుకుంటే పర్లేదు. ఒకవేళ డెకాయిట్ హిట్ పడితే కచ్చితంగా అవకాశాలు వస్తాయి. ఆ సినిమా రిజల్ట్ అటు ఇటు అయితే మాత్రం మళ్లీ అమ్మడు రిస్క్ లో పడినట్టే అవుతుంది. మృణాల్ ఠాకూర్ తెలుగు కెరీర్ అడివి శేష్ డెకాయిట్ మీద ఆధారపడి ఉందని చెప్పొచ్చు. బాలీవుడ్ లో మాత్రం మృణాల్ వచ్చిన ప్రతి ఛాన్స్ వరుసగా చేసుకుంటూ వెళ్తుంది. సీనియర్ హీరోలకు కూడా పర్ఫెక్ట్ గా సూటయ్యే కటౌట్ ఉన్న మృణాల్ వాళ్ల దృష్టిలో పడనందుకు కాస్త దిగులు పడుతుందని చెప్పొచ్చు. ఐతే తర్వాత అయినా అమ్మడు టాలీవుడ్ టాప్ స్టార్ ఛాన్స్ లు అందుకుంటుందేమో చూడాలి.

# 'కుబేర' ఆ మల్టీప్లెక్స్‌ల్లో విడుదల లేదు.. కారణం ఇదే!

తెలుగు, తమిళ ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న 'కుబేర' సినిమా విడుదలకు సిద్ధం అయింది. ధనుష్ హీరోగా శేఖర్ కమ్ముల దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాను జూన్ 20న ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నారు. టాలీవుడ్ సీనియర్ స్టార్ నాగార్జున కీలక పాత్రలో నటించగా, నేషనల్ క్రష్ రష్మిక మందన్న హీరోయిన్‌గా నటించింది. ఈ సినిమాలో ధనుష్ బిచ్చగాడిగా కనిపించబోతున్న నేపథ్యంలో అంచనాలు భారీగా ఉన్నాయి. ధనుష్ వంటి స్టార్ హీరో ఆ పాత్రకు ఒప్పుకోవడం అంటే మామూలు విషయం కాదు. కథ ఏ స్థాయిలో ఉంటుందో ఊహకు సైతం అందడం లేదు అంటూ సినీ వర్గాల వారు, మీడియా సర్కిల్స్ వారు మాట్లాడుతూ ఉన్నారు.సుదీర్ఘ వాయిదాల పర్వం తర్వాత విడుదలకు రెడీ అయిన కుబేర సినిమాను ఇంకా కూడా సమస్యలు వెంటాడుతూనే ఉన్నాయి. ఈ సినిమా పోస్ట్ థియేట్రికల్ రిలీజ్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ



అమెజాన్ ప్రైమ్ వీడియో తీసుకుంది. థియేట్రికల్ రిలీజ్ అయిన నాలుగు వారాల తర్వాత ఓటీటీలో ఈ సినిమా స్ట్రీమింగ్ కాబోతుంది. అయితే ఇదే సినిమాకు పెద్ద సమస్య ను తెచ్చి పెట్టింది. ఈమధ్య కాలంలో నార్త్ ఇండియాలో ఓటీటీల ప్రభావం తగ్గించడం కోసం కొన్ని మల్టీప్లెక్స్‌లు నింబధన తీసుకు వచ్చాయి. ఆ నిబంధన ప్రకారం థియేట్రికల్ రిలీజ్ అయిన ఎనిమిది వారాల తర్వాత మాత్రమే ఓటీటీ స్ట్రీమింగ్‌కి అనుమతించాలి. ఈ నిబంధన కారణంగా కుబేర సినిమా ఆయా మల్టీప్లెక్స్‌లో విడుదల కావడం లేదు.ధనుష్ కి నార్త్ ఇండియాలో ఉన్న మార్కెట్, క్రేజ్ నేపథ్యంలో కుబేర సినిమాను అక్కడ పెద్ద ఎత్తున విడుదల చేయాలని భావించారు. కానీ అది సాధ్యం కావడం లేదు. పీవీఆర్, ఐనాక్స్, సినీపోలీస్ వంటి మల్టీప్లెక్స్ లు 8 వారాల ఓటీటీ గడువు ఉంటేనే స్క్రీనింగ్‌కు ఒప్పుకుంటున్నాయి. కుబేర హిందీ వర్షన్‌ను సింగిల్ స్క్రీన్స్‌లో మాత్రమే ప్రేక్షకులు చూసే వీలు ఉంటుంది. ఆ మూడు మల్టీప్లెక్స్‌ల్లో విడుదల చేయాలంటే ఏ సినిమా అయినా ఓటీటీ స్ట్రీమింగ్ 8 వారాల తర్వాత చేస్తామని ముందుగానే ఒప్పందం చేసుకోవాల్సి ఉంటుంది. కానీ కుబేర నిర్మాతలు నాలుగు వారాలకే స్ట్రీమింగ్ చేసుకోవచ్చు అంటే అమెజాన్‌కి ఒప్పందం ఇచ్చింది.రష్మిక మందన్నతో పాటు అనుపమ్ ఖేర్ నటించిన ఈ సినిమాకు హిందీ మార్కెట్‌లో మంచి బజ్ ఉంది. కానీ మల్టీప్లెక్స్‌లో సినిమాను విడుదల చేసేందుకు వీలు లేకపోవడంతో ఇబ్బందులు తలెత్తే అవకాశాలు ఉన్నాయి. సౌత్‌లో ముఖ్యంగా తెలుగు, తమిళ బాక్సాఫీస్ వద్ద ఈ సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకోవడం ఖాయం అనే నమ్మకం వ్యక్తం అవుతోంది. ఇలాంటి సమయంలో హిందీలో కూడా అత్యధిక స్క్రీన్స్‌లో రిలీజ్ అయితే భారీ ఓపెనింగ్స్ దక్కే అవకాశం ఉంది. కానీ 8 వారాల నిబంధన కారణంగా అక్కడ ఎక్కువగా విడుదల చేయలేక పోతున్నారు. ఇది ఖచ్చితంగా నిర్మాతలకు నష్టంను మిగిల్చే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM